ఆలయ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే



మిడ్జిల్ : ప్రభుత్వపరంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. మండలంలోని వెలుగోముల గ్రామంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందుకు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతి రెడ్డి, సర్పంచ్ అంజమ్మ,, మాజీ ఎంపీపీ కాంతమ్మ బాలస్వామి, నాయకులు మల్లికార్జున్ రెడ్డి, సాయిలు, పాండు, బాల్ రెడ్డి, , కృష్ణయ్య, వెంకటయ్య, సాయిలు, పాల్గొన్నారు.

నవతెలంగాణ

1

మహబూబ్‌నగర్

ఆదివారం | జనవరి 07, 2024 | www.navatelangana.com

ముగిసిన ప్రజా పాలన దరఖాస్తులు

నవతెలంగాణ- హన్వాడ

తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ నేటితో ముగిసింది డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు మండలంలో మూడు టీంలుగా ఏర్పడి అన్ని గ్రామాలలో ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించారు.

అమ్మాపూర్ తాండాలో తహసీల్దార్ కి స్తే నాయక్ ఆ రైలు సాధిక్ ప్రవీణ్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ రామేశ్వరరావు ఏఈఓ రమేష్‌తో పాటు టీం సభ్యులు పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు పల్లెముని కాలనీలో ఎంపీ డీవో ధనుంజయ గౌడ్ టీం సభ్యులు దరఖాస్తులను స్వీకరించారు

అవినీతిపై అవిశ్వాసం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ మున్సిపాలిటీ అవినీతిపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్‌కు తీర్మానం చేశారు. శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు ఎన్ పి వెంకటేష్ ఎం సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 30 మంది కౌన్సిలర్ల సంతకాలతో కూడిన తీర్మానంను కలెక్టర్ కు అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో మంత్రి ఏకపక్ష నిర్ణయాలతో పాలకమండలి తీర్మానాలు లేకుండానే అనేక పనులకు ఆమోదం తెలిపారని వారు ఆరోపించారు.జరిగిన అవినీతిని ప్రజలకు తెలిపేందుకే ఈ అవిశ్వాస తీర్మానం పెడుతున్నట్లు వారు తెలిపారు.మున్సిపల్ చైర్మన్ కోరమని నరసింహులు పై అవిశ్వాస తీర్మానం చేశారు. ఆనంద్ గౌడ్ , బీజేపీ పార్టీకి చెందిన అంజయ్య, రామాంజనేయులు, చెన్న వీరయ్య మొత్తం 30 మంది కౌన్సిలర్ సంతకాలు చేశారు.

వాస్తవాలకు ప్రతిరూపం నవ తెలంగాణ

- ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పత్రికలు పనిచేయాలి
- మహమ్మదాబాద్ తహసీల్దార్ యేసయ్య



నవతెలంగాణ- మహమ్మదాబాద్

వాస్తవాలకు ప్రతిరూపం నవతెలంగాణ పత్రిక అని మహమ్మదాబాద్ తహసీల్దార్ యేసయ్య అన్నారు. శనివారం జూలపల్లి గ్రామంలో నవతెలంగాణ దినపత్రిక2024 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నవతె లంగాణ ప్రారంభం నుండి ప్రజాల సమస్యలపై తనదైన చర్యలో కృషి చేస్తుందని తెలి పారు. సమస్యలు వెలికితీతలో తనదైన పాత్ర పోషిస్తుంది అన్నారు. పత్రికలు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండి చేయాలన్నారు. వాస్తవాలును వెలికి తీసి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు జి నర్సింలు, ఆర్ ఐ యాదయ్య, ఉపసర్పంచ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

తారక రామారావు రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవతెలంగాణ - అలంపూర్



హైదరాబాదులోని తెలంగాణ భవన్‌లోని తెలంగాణ రాష్ట్ర మాజీ పరిశ్రమలు, సమాచార సాంకేతిక(ఐటీ) శాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు రావు గారిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అలంపూర్ నియోజకవర్గ విద్యార్థి నాయకుడు రాజశేఖర్ తెలిపారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి: బీఆర్ఎస్

బాలానగర్ : ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకోవాలని భారత రాష్ట్ర సమితి మండలాధ్యక్షులు శ్రీనివాస్ రావు . వైస్ ఎంపీపీ వెంకటా చారి తెలిపారు. శుక్రవారం బాలా నగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదం చాలా బాధాకరం బాధితులను పరామర్శించారు.స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వెంటనే ప్రభుత్వం నుంచి సహాయం అందించాలని కోరారు. గతంలో జడ్చర్ల మండలం కొత్తపల్లి లో జరిగిన సంఘటనలో ప్రస్తుత ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి బాధితులకు రూ. 25 లక్షల రూపాయల నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. మాకు ఉన్న సమాచారం ప్రకారం మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డి ప్రభుత్వం తరఫున 13 లక్షల రూపాయలను ఇప్పించడం జరిగింది కానీ ఇవాళ అనిరుద్ రెడ్డి బాధితులను పరామర్శించి 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి ప్రభుత్వం తరఫున ఎటువంటి హామీ ఇవ్వకుండా అక్కడ నుంచి వెళ్లిపోవడం చాలా బాధాకరమన్నారు. బాధితులకు 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం తరఫున అందించాలని కోరారు.

మృతుల కుటుంబాలను పరామర్శ

నవతెలంగాణ -బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందడంతోతీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి శనివారం మహ బూబ్ నగర్ జిల్లా ఆసు పత్రిలో మృతుల కుటుంబాలను కలిసి ఓదార్చారు. క్షతగాత్రులు ఉన్న వార్డుకు వెళ్లి వారిని పరామర్శించి,మెరుగైన వైద్యం అందేలా చూడాలని వైద్యులను కోరారు.మృతుల కుటుం బాలకు తగిన విధంగా పరిహారం అందించి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడ మృతి చెందడంతో శవాలను మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి శవాలను తరలించారు. శనివారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనురూపరెడ్డి మహబూబ్నగర్ ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వారి వారి కుటుంబ లను పరామర్శించారు. బాలానగర్ మండల కేంద్రానికి చెందిన ఒకరు మోతి ఘనపూర్ గ్రామానికి చెందిన వారిద్దరూ రాజాపూర్ మండలం బీబీ నగర్ తాండకు చెందిన ముగ్గురిని కుటుంబాలను పరామర్శించారు. ఒక్కొక్క కుటుంబానికి తన సొంత నిధులతో 50 వేల రూపాయలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్ .సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుమ్మల వెంకటేశ్వర రెడ్డి. హరి సింగ్ నాయక్ తో ఉన్నారు.

ఇక అవిశ్వాసమే

- మండలాధ్యక్షులు మున్సిపల్ చైర్మన్లు జెడ్పీ చైర్ పర్సన్లు కొత్తవారు అయ్యే అవకాశం
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే భారీ మార్పులు
- మొదట నాగర్ కర్నూల్ జడ్పీ చైర్ పర్సన్ దింపుటకు అవిశ్వాసం
- వరసగా మిగతా చైర్పర్సన్లపై గురి
- ఒకవైపు స్థానిక ఎన్నికలు మరోవైపు పార్లమెంట్ ఎన్నికలు
- రానున్న తరుణంలో భారీ మార్పులు



నవ తెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టేందుకు రంగం సిద్ధమవుతోంది. మొత్తం 20 మంది జడ్పీటీసీలు ఉన్న జిల్లాలో మొత్తం 16 మంది అప్పట్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందగా, నాలుగు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. తెలకపల్లి మండల జడ్పీటీసీగా గెలుపొందిన పెద్దపల్లి పద్మావతి జడ్పీ చైర్ పర్సన్‌గా ఎంపికయ్యారు. ముగ్గురు సంతానం ఉన్న కారణంగా కోర్టు తీర్పుతో పదవిని కోల్పోవడంతో ఆమె స్థానంలో ఊరుకొండ జడ్పీటీసీ శాంతకుమారి జడ్పీ చైర్ పర్సన్ గా సంవత్సరం క్రితం ఎంపికయ్యారు. రాష్ట్రంతో పాటు, జిల్లాలో జరిగిన రాజకీయ మార్పుల కారణంగా జడ్పీ చైర్ పర్సన్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టేందుకు అధికార కాంగ్రెస్ శ్రేణులు సన్నద్ధమవుతున్నారు. ఈ మేరకు జిల్లాకు చెందిన ముఖ్య నేతలు చక్రం తిప్పుతున్నారు. బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన జడ్పీటీసీలు ఎన్నికలకు ముందే పలువురు కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం రోజు మంత్రి జూపల్లి కృష్ణారావు సలహాలు సూచనలు తీసుకొని 12 మంది జడ్పిటిసిలు అవిశ్వాస తీర్మానం పెట్టాలని దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే.

కొల్లాపూర్, పెంట్లవెల్లి, కోడేరు, పెద్దకొత్తపల్లి, ఉప్పునుంతల, బిజినపల్లి, బల్మూరు మండలాల జడ్పీటీసీలు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఇప్పుడు మరో ఇద్దరు కూడా పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. దీంతో కాంగ్రెస్ పార్టీకి కావలసిన పూర్తిస్థాయి మద్దతు లభించడంతో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టేందుకు వ్యూహరచనలు జరుగుతున్నాయి.సంవత్సరం క్రితం సుమిత్ర జడ్పీ చైర్ పర్సన్‌గా ఎంపికైన నేపథ్యంలో అవిశ్వాస తీర్మానం చెల్లుబాటు అవుతుందా లేదా అన్న విషయం పై పూర్తి వివరాలు తీసుకొని అధికార పార్టీ నేతలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ నెల రెండో వారంలో స్థాయి సంఘాల సమావేశాలు జరగనున్న నేపథ్యంలో అదే సమయంలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని అధికార పార్టీ నేతలు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అందరూ జడ్పీటీసీ సభ్యులతో చర్చలు జరిపినట్లు ప్రచారం జరుగుతోంది. కొత్త జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌గా తెలకపల్లి మండలం నుంచి న్యాయ స్థానం ద్వారా జడ్పీ టీసీగా ఎంపికైన సుమిత్రకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవి లభించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్సీ జనరల్ కు కేటాయించిన జడ్పీ చైర్ పర్సన్ గా ఎంపిక కావడానికి సుమిత్ర, అమ్రాబాద్ మండల జడ్పీటీసీ అనురాధ కు అవ కాశం ఉన్నప్పటికిని ఆమె పెద్దగా ఆసక్తి చూపడం లేదని తెలుస్తుంది. దీంతో సుమిత్రకే అవకాశాలు రావచ్చునని ప్రచారం జరుగుతుంది. నాగర్ కర్నూలు జిల్లాలోని పలు ఎంపీపీ, సింగిల్ విండో చైర్మన్‌లపై కూడా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టేందుకు అధికార పార్టీ సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బిజినపల్లి, నాగర్ కర్నూల్ ఎంపీపీ స్థానాలతో పాటు, తాడూరు, తెలకపల్లి సింగిల్ విండోల అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టేందుకు వ్యూహ రచన వేగంగా సాగిస్తున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో పార్టీని బలోపేతం చేసేందుకు వీలుగా అధికార పార్టీ ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే నాగర్ కర్నూల్ జిల్లాలోని పలు మండలాల్లో రాజకీయాలు మారనున్నాయి.

పట్టు సాధన కోసమే

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. స్థానిక ఎన్నికలు జనవరిలోపే నిర్వహించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పార్లమెంట్ ఎన్నికలకు ముందు స్థానిక ఎన్నికలను నిర్వహించడానికి సుముఖంగా లేదు. ముందు పార్లమెంట్ ఎన్నికల తర్వాత స్థానిక ఎన్నికలపై దృష్టి సారించాలనే వివరించ డంలో ఉన్నారు. ఎన్నికలకు ముందు జిల్లాలోని 19 మున్సిపాలిటీలు 5 జెడ్పి చైర్పర్సన్లు 5 ఎంపీలను అవిశ్వాసం పెట్టి మార్చే యోజనలో నాయ కులు న్నారు. మైనార్టీగా ఉన్నప్పటికీ కొంతమంది ప్రజా ప్రతినిధులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుని అవిశ్వాసం పెట్టా లనే పావులు కదుపుతున్నారు. ముఖ్యంగా అవిశ్వాస తీర్మానం పెడితే ఇప్పుడు అన్ని స్థానిక నాయకులు మారే అవకాశా లున్నాయి. వీరి స్థానంలో తమకు అనుకూలమైన వ్యక్తులను ప్రజాప్రతినిధులుగా నియమించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పట్టు సాధించడానికి కసరత్తు మొదలు పెట్టింది. బీఆర్ఎస్‌కు చెందిన నామినేటెడ్ పోస్టుల్లో ఉన్న గ్రంథాలయ పుడ్ కార్పొరేషన్ మిషన్ భగీరథ సంస్థలకు ఉన్న చైర్మన్లను ఇప్పటికే తొలగించింది. కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న గోలీ శ్రీనివాసరెడ్డి మిషన్ భగీరథ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉన్న ఉప్పల వెంకటేశ్ లను గ్రంథాలయ చైర్మన్ లను తొలగించారు. వీరి స్థానంలో కొత్తవారిని నియామకం చేయాల్సి ఉంది. ఇప్పుడు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్ పర్సన్ లపై దృష్టి సారించారు. అత్యధిక మెంబర్లను తమ వైపు తిప్పుకొని అవిశ్వాస తీర్మానానికి కాంగ్రెస్ సభ్యులు సిద్ధమవుతున్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని 12 మంది జడ్పిటిసి సభ్యులు జెడ్పి చైర్ పర్సన్ తొలగించాలంటూ జెడ్పి సీఈవోకు వినతి పత్రం సమర్పించిన విషయం తెలిసిందే.

వనగంటి ఈశ్వర్ జ్ఞాపికతో క్యాలెండర్ ఆవిష్కరణ



మహబూబ్ నగర్ : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు 18 ఏళ్ల పాటు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిగా పనిచేసిన వనగంటి ఈశ్వర్ జ్ఞాపికలతో 2024 క్యాలెండర్ ఆవిష్కరణ చేసినట్లు సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు తెలిపారు.శనివారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా సీనియర్ నాయకులు ఆర్.రాంరెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లే గోపాల్, నల్లవెల్లి కురుమూర్తి ,బి చంద్రకాంత్, రాజ్ కుమార్, వర్ధ గలేన్న తో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి గా వనగంటి ఈశ్వర్ సుమారు 18 ఏళ్ల పాటు పనిచేశారని తెలిపారు. వనగంటి ఈశ్వర్ గారి పేరున 2024 క్యాలెండర్ విడుదల చేశామన్నారు. ఈశ్వర్ నాయకత్వంలో ఉమ్మడి జిల్లాలో భూ పోరాటాలు, అంబలి కేంద్రాలు, సాగునీటి ప్రాజెక్టులపై, వ్యవసాయ కూలీల కులి రేట్లు పెంచాలని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని, కరువు వ్యతిరేక పోరాటాలు నిర్వహించారని, ఆయన సేవలను నాయకులు కొనియాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం నేడు అ ప్రజాస్వామిక విధానాలు చేపడుతూ ప్రజాస్వామ్యాన్ని లౌక్యతత్వాన్ని కూనిచేస్తూ రాముడి పేరుతో రాజకీయాలు చేస్తుందని, దేవుడిని రాజకీయాల్లోకి తెచ్చి ప్రజల్లో అనైక్యతను పెంచే మతోన్మాదం చర్యలను ఖండించారు. మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం మరింత వేగంగా మతోన్మాద చర్యలకు పాల్పడుతుందన్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించి భారతదేశాన్ని కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఫ్లై ఓవర్ నిర్మాణం కోసం కృషి చేస్తా :ఎంపీ

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్



బాలానగర్ కేంద్రంలో 44వ జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం కృషి చేస్తానని మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా ఆస్పత్రి దగ్గర మార్చురిలో ఉన్న మృతదేహాలను పరామర్శించి కుటుంబాల సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలానగర్ మండల కేంద్రంలో ట్రాఫిక్ నిబంధనలు లేనందున రోజు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. శుక్రవారం సాయంకాలం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదు మంది చనిపోవడం బాధాకరమని వారు తెలిపారు. తనవంతుగా ఒకొక్కరికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వంతో మాట్లాడి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. త్వరలోనే 44వ జాతీయ రహదారి రోడ్డు అత్తారింటితో మాట్లాడి ఫ్లైఓవర్ నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలిపారు. గతంలోనే కేంద్ర మంత్రితో మాట్లాడిన విషయం ఆయన గుర్తు చేశారు. ఎంపీ వెంట బాలానగర్ జడ్పిటిసి కళ్యాణి లక్ష్మణ్ నాయక్ మహబూబ్నగర్ మున్సిపల్ చైర్మన్ కోరమోని నర్సింలు వైస్ చైర్మన్ గణేష్ స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ముగిసిన ప్రజా పాలన

నవతెలంగాణ - బాలానగర్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలనలో భాగంగా గత నెల 28 నుండి జనవరి ఆరో తేదీ వరకు ప్రజా పాలనలో ప్రజలు కు అవసరమున్న ఆర్ గ్యారంటీ పథకాల పైన ప్రజా పాలన కార్యక్రమం అధికారులచే నిర్వహించారు. శనివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రజా పాలన కార్య కమం ముగిసింది లబ్ధిదారులు తమ అవసరం ఉన్న పథకాలను ప్రభుత్వం సరపర చేసిన ఫారం పైన నింపి అధికా రులకు అందజేశారు. బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామ పంచాయతీలలో దాదాపు వేల దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.ఈ యొక్క దరఖాస్తు ఫారాలను కంప్యూటర్లో అప్లోడ్ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

రహదారిపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోండి

నవతెలంగాణ- బాలనగర్



జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ రవి నాయక్‌ను బాలానగర్ జెడ్పిటిసి జరుపుల కళ్యాణి లక్ష్మణ్ నాయక్ కలిసి శనివారం వినతి పత్రం అందజేశారు. బాలానగర్ చౌరస్తా వద్ద బస్టాండ్ కోడలిలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలానగర్. రాజాపూర్ మండలాలకు చెందిన ఐదుగురు మృత్యువాత పడిన విచిత్రమే అధికారులతో మాట్లాడి బాలానగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాల్సిందిగా వినతిపత్రంలో పేర్కొన్నారు. రహదారి పైన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని బ్రాడ్ గేట్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. జిల్లా గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్ ఉన్నారు.

ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్య సంఘం నూతన కమిటి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ జిల్లా ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం నూతన కమిటీకి వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డిని ఎన్నుకున్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కళాశా లలో జరిగిన సమావేశంలో ఈ కమిటీలో రాష్ట్రస్థాయి ఈసీ మెంబర్ గా జహీర్ అక్తర్, మహ బూబ్ నగర్ ఉమ్మడి జిల్లా స్థాయి ఈసీ మెంబర్లుగా రమేష్ గౌడ్, సతీష్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్ రెడ్డి, కోశాధికారిగా జగన్, జిల్లా ఉపాధ్యక్షులుగా సురేష్ ,ఐజాక్ జాయింట్ సెక్రటరీగా వెంకట్ రాములు, జిల్లా గౌరవ అధ్యక్షు లుగా శ్రీకాంత్ గౌడ్ జిల్లా సలహాదారుడిగా సత్యనారాయణ ను జహీర్ అక్తర్ అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాల యజమానియాలు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవ తెలంగాణతో విజేత వెంకటరెడ్డి మాట్లా డుతూ నాపై గౌరవం ఉంచి జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాల యజ మా న్యాలు నాకు అధ్యక్ష హెూదా ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విజేత వెంకట్ రెడ్డిని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గీతాదేవి ఐఐటి నీట్ అకాడమీ ఇంచార్జ్ పావని యాజమాన్య సభ్యులు కోట్ల శివకుమార్, రాఘవేంద్రరావు ,నాగేందర్, సతీష్ రెడ్డి అధ్యాపకులు సన్మానించారు.

హార్థిక శుభాకాంక్షలు :ఎస్ఎఫ్ఐ



ప్రవేట్ జూనియర్ కళాశాల అసోసియేషన్ నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన విజేత వెంకట్ రెడ్డికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రశాంత్,భరత్ హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ
నవ్య తెలుగు దినపత్రిక
వనపర్తి
2
ఆదివారం | జనవరి 07, 2023 | www.navatelangana.com

కూలీ డబ్బులు సకాలంలో చెల్లించాలి



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ నర్సరీలలో పనిచేసే ఉపాధి కూలీలకు సకాలంలో కూలి డబ్బులు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం మండల పరిధిలోని తూంపల్లి గ్రామం నర్సరీ నీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా కూలీ డబ్బులు రావడం లేదని వాచర్లకు కూలి డబ్బులు మరియు పేస్లిప్పు ఇవ్వడం లేదని తెలిసిందని కావునఉపాధి హామీ అధికారులు ఈ కేవైసీ పూర్తిచేసి కూలీలకు డబ్బులు సకాలంలో అందేటట్లు చూడాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో తూంపల్లి గ్రామ ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

15వ వార్డులో 24 లక్షలతో సిసి రోడ్డు డ్రైనేజీ పనులు

నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి లోని 15 వ వార్డు పాత యూకో బ్యాంక్ వీధి నందు 24 లక్షల ఎస్డి ఫ్ పండు కింద వచ్చినటువంటి నిధులతో అవార్డులో సీసీ రోడ్డు డ్రైనేజీ పనులు చేయడం జరిగిందన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ వైస్ చైర్మన్ 15వ వార్డు కౌన్సిలర్ బండారు కృష్ణ కౌన్సిలర్లు పాకనాటి కృష్ణ కంచరవి శర్వానంద్ తిరుమల్ స్టార్ రహీం ఎల్ఐసి కృష్ణ యుగంధర్ రెడ్డి మున్నూరు సురేందర్ ముంతామణియం సయ్యద్ ఇంతియాజ్ బండారు భరత్ సయ్యద్ ఇలియాస్ నరసింహ రామచందర్ ఖాదర్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

సుగుర్ ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ



నవతెలంగాణ- పెబ్బేరు

మండలంలోని సూగూర్ గ్రామానికి 2 సంవత్సరాల నుంచి బస్సు లేక ప్రజలు అనే రకాలుగా ఇబ్బంది పడుతుంటే... సూగూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహనాయుడు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి దృష్టికి తీసుకువెళ్లగా గ్రామ ప్రజల పడే ఇబ్బందులను అర్థం చేసుకొని వెంటనే స్పందించి డిపో మేనేజర్ తో మాట్లాడి మా గ్రామానికి బస్సు వచ్చే టట్లు చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ప్రజలు రుణపడి ఉంటామని హర్షం వ్యక్తం చేశారు. శనివారం నుండి గ్రామానికి ఆర్టీసీ బస్సును పున రుద్ధరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు నరసింహనాయుడు, కొత్త సూగూర్ గ్రామ అధ్యక్షుడు గోవిందు, ఉప్పరి స్వామి శివుడు, మండగిరి రాముడు, తెలుగు బాలరాజు, మండగిరి హుస్సేన్, అపరాల మన్యం, గొల్ల రాధాకృష్ణ గొల్ల రాఘవేంద్ర, కొత్త సూగూర్ పరమేష్, మహేందర్, ఎర్రవట్టి రాజు, ట్రాక్టర్ వెంకటయ్య, బాలఫీర్, తదితరులు పాల్గొన్నారు.

ఏదుల రిజర్వాయర్ పై ఎమ్మెల్యే ది అవగాహన రాహిత్యం



నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గట్టి యాదవ్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ కౌన్సిలర్లు మాట్లాడుతూ ఏదుల రిజర్వాయర్ పై ఎమ్మెల్యే ది అవగాహన రాహిత్యమని రైతులు పచ్చగా ఉంటే కాంగ్రెస్ పార్టీ కి ఇష్టం లేదని లక్ష ఎకరాలకు నీళ్లు ఇచ్చి అపర భగీరథుడిగా నిలిచిన నిరంజన్ రెడ్డి పాలమూరు రంగారెడ్డి ఏదుల రిజర్వాయర్ తెలంగాణకే సలాం మాణికమణి ఏదుల రిజర్వాయర్కు 7 టీఎంసీల నీళ్ళ ఎందుకు అంటారా ఎందుకోసం కట్టారు ఎవరికోసం కట్టారు డబ్బుల కోసం కట్టారు అనడం అవివేకమని పార్టీలు మారినంత మాత్రాన ప్రాంత ప్రయోజనాలు మారవని వారన్నారు వనపర్తి నెత్తిన నీళ్ల కుండా ఏదుల రిజర్వాయర్ అని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా 12 పాయింట్ 50 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వడానికి సంకల్పించినప్పుడు మంత్రి జూపల్లి కృష్ణారావు అప్పుడు మంత్రిగా ఉన్నాడని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల అవసరం అయితే ఆయన ఎందుకు వద్దనలేదు అని వారు ప్రశ్నించారు ప్రాజెక్టు మొదలయ్యే నార్లాపూర్ వద్ద ఆయకట్టు రాదని నార్లాపూర్ ఏదుల వట్టెం కరివేన ఉదండాపూర్ జిల్లా ప్రాజెక్టులు దశలవారీగా ముందుకు పోతుందని ఎదుల రిజర్వాయర్ ప్రతిపాదనన ల్లో వనపర్తికి నీళ్ళ తీసుకునేందుకూ అనుకూలంగా ఓటీ ఆఫ్ టెక్ స్ట్రక్చర్ /తూము ఉన్నదని వనపర్తి నియోజకవర్గం లో డి 8 ఇతర అన్ని అవసరాలకు అనుగుణంగా నీళ్లు తీసుకునే విధంగా అప్పటి ప్రభుత్వం నిర్ణయించిందని టీఎంసీల నీళ్ళ రిజర్వాయర్లో ఉండడం మూలంగా చుట్టూ 20 కిలోమీటర్ల పరిధిలో అద్భుతంగా భూగర్భ జలాలు పెరుగుతాయని కనీస పరిజ్ఞానం లేకుండా అక్కర్కో మాట్లాడడం సరికాదని తెలియకుంటే తెలుసుకొని మాట్లాడాలని చిరుతక్కువ మాటలు మాట్లాడొద్దని వారన్నారు. అబాసుల పాలు అయ్యేది మీరేనని వారన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు వనపర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే ఏ జిల్లా రిజర్వాయర్ మీద మాట్లాడిన అవివేకపు మాటలపై సమాధానం చెప్పాలి దానికి వివరణ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్స్ బండారు కృష్ణ పాకరునాట కృష్ణ కంచె రవి సమద్ నాయకులు కోళ్ల వెంకటేష్ జాత్యనాయక్ నందిమల్ల అశోకు ఉంగర తిరుమల్ ఎల్ఐసి కృష్ణ శరవంద స్టార్ రహీం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పు పనులు పునః ప్రారంభించండి

నవతెలంగాణ- వనపర్తి

మూడు నెలలుగా ఆగిన రోడ్డు వెడల్పు పనులను వెంటనే పున ప్రారంభించాలని, పనులు ఆగడంతో ప్రజలు, వాహనదారులు, దుకాణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రామాలయం నుండి పాత బజార్ వరకుఅఖిలపక్ష నాయకులు శనివారం పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కష్ట సాధ్యమైన రోడ్డు వెడల్పు పని నత్త నడక సాగుతూ,మొన్న ఎలక్షన్ కోడ్ వరకు సాగిందని, ఎలక్షన్ కోడ్ అయిపోయి నెలరోజులు కావస్తున్నా ఎక్కడా రోడ్డు పని ముందుకు సాగడం లేదని వాపోయారు. దీన్ని అలుసుగా తీసుకున్న కొన్ని మతాల దేవాలయాల ప్రహరీలు, వ్యాపారస్తుల షాపుల ముందు నిర్మాణాలు సాగిస్తున్నారని, వెంటనే వాటిని తొలగించి రోడ్డు వెడల్పు పని సాఫీగా సాగించాలని అఖిల పక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందన్నారు. అధికారుల ముందు చూపు లేక పాలిటెక్నిక్ నుండి రామాలయం వరకు అక్కడక్కడ షాప్ల ముందు తొలగించిన మెట్లు దాని వలన షాప్ యజమానులు నష్టపోయారని తెలిపారు. ఎందుకంటే కూల్చివేతలు చేసిన వెంటనే కాలువల నిర్మాణాలు చేయాలని నెలలు నెలలుగా అలాగే ఉంచితే ప్రజలు యజమానులు నష్టపోతున్నారని, ఇకపై వెనువెంటనే పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు టీజేఎస్ ప్రధాన కార్యదర్శి షఫీ, శివకుమార్, బాలు, రామకృష్ణ, రమేష్, యుగంధర్, పాండు, షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శన



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మున్సిపల్ కార్యాలయాన్ని వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అడిషనల్ కలెక్టరుకు మొక్కను అందించి సాదరంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. కార్యాలయం మొత్తం కలిగే తిరిగి ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు,పట్టణ కాంగ్రెస్ యువ నాయకులు సత్యనారాయణ,మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

- శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి



నవతెలంగాణ - వనపర్తి

రాజకీయాలతో సంబంధం లేకుండా వనపర్తి మున్సిపాలిటీ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణకు చివరి రోజైన శనివారం ఉదయం వనపర్తి పట్టణంలోని 8వ వార్డు శ్రీనివాసపురంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా వనపర్తి మున్సిపాలిటీలోని అన్ని వార్డులను అభివృద్ధి చేసి వనపర్తి మున్సిపాలిటీ నీ తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదామని, అందుకు అందరూ వార్డు కౌన్సిలర్లు కలిసి రావాలని సూచించారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రమని అంతా అభివృద్ధి చేసేశామనీ ప్రకటించారు. కానీ ప్రజల సమస్యలు తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమం పెట్టి దరఖాస్తులు స్వీకరించగా ఇప్పటి వరకు దాదాపు 17వేల దరఖాస్తులు వచ్చాయని దీని బట్టి గత ప్రభుత్వ పనితీరును అంచనా వేయవచ్చు అన్నారు. శ్రీనివాసపురంలో తన ఇల్లు ఉందని అందువల్ల స్వంత ఊరు గా భావించి ఇక్కడి అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీనిచ్చారు. వార్డు కౌన్సిలర్ వార్డు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగ వాటి పై స్పందించారు. రోడ్డు విస్తరణ, డబుల్ బెడ్ రూం ఇల్లు, డ్రైనేజీ సమస్య, స్మశాన వాటిక తదితర సమస్యలు ఏమున్నాయో పూర్తి నివేదిక ఇవ్వాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డిని ఆదేశించారు. గత ప్రభుత్వం లో సబ్సిడీ గొర్రెల కొరకు డబ్బులు కట్టి ఇప్పటి వరకు గొర్రెలు మంజూరు కానీ వారి సమస్య పై ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో మాట్లాడటం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండాలో గొర్రెల పథకం లేనందున డబ్బులు కట్టిన వారు దరఖాస్తు ఇస్తే కట్టిన డబ్బులు తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం హయాంలో వనపర్తి జిల్లాకు మంజూరు చేసిన నిధుల పై రాష్ట్ర ముఖ్యమంత్రి తో కలిసి మాట్లాడటం జరిగిందని నిధులు యదావిధిగా మంజూరు చేసేందుకు అంగీకరించినట్లు వెల్లడించారు.



భారాసలో పని చేసిన తాను ఆత్మగౌరవం కొరకు పార్టీని వీడానని అందువల్ల ఎవరి ఆత్మగౌరవం దెబ్బతినకుండా అందర్నీ సమానంగా చూస్తానని తెలియజేశారు. ప్రోటోకాల్ అనేది తప్పకుండా పాటిస్తామని, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ను ప్రజా పాలనకు ఆహ్వానించవద్దని నేను ఏ అధికారికి చెప్పలేదని వివరించారు. సి.యం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కులు ప్రజల వద్దకే వెళ్లి ఇస్తామని తెలియజేశారు. ప్రజా పాలన కార్యక్రమానికి అధికారికంగా ఈరోజు చివరి తేదీ అయినప్పటికీ నీ ఇంకా ఇవ్వని వారు ఉంటే ప్రభుత్వ కార్యాలయాల్లో ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన అయిదు గ్యారంటీలు కాకుండా ఏ ఇతర సమస్య ఉన్నా తెల్ల పేపర్ పై దరఖాస్తు రాసి ఇవ్వాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ మాట్లాడుతూ ఇప్పుటి వరకు ప్రజాపాలన కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఆహ్వానించలేదని అందుకే రాలేదన్నారు. ఇప్పుడు 8వ వార్డు కౌన్సిలర్ విభూతి నారాయణ పిలవడం వల్ల కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందన్నారు. పట్టణ అభివృద్ధిలో వివక్ష లేకుండా అభివృద్ధి చేసు కుందామని, తన వంతుగా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం రద్దు చేసినందున అప్పటి లబ్దిదారులు, దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయం చేయాలని శాసన సభ్యులను కోరారు. అదేవిధంగా గొర్రెల యూనిట్లకు డిడిలు కట్టిన వారికి తిరిగి డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. మున్సిపాలిటీ కి గత ప్రభుత్వం మంజూరు చేసిన 50 కోట్ల నిధులను యదావిధిగా మంజురు చేయించి పట్టణ అభివృద్ధికి వినియోగించాలని కోరారు. ఎంపిపి కిచ్చా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామా ల్లో పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రజాపాలన తీసుకురావడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారంటీ లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, వార్డు కౌన్సిలర్ విభూతి నారాయణ ఇతర కౌన్సి లర్లు, జయసుధ, బండారు రాధా కృష్ణ, చిర్ల సత్యం సాగర్, లక్ష్మి, కైరున్ షఫీ, నాగ న్న యాదవ్, లక్ష్మి నారాయణ మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, మాజీ సర్పంచి రాములు తదితరులు పాల్గొని మాట్లాడారు.



తప్పులు లేని ఓటర్ జాబితాకు సహకరించాలి : కలెక్టర్



నవతెలంగాణ - వనపర్తి

తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ ప వార్ సూచించారు. 2024 స్పెషల్ సమ్మరీ రివిజన్ పై శనివారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ సిద్ధం చేసిన ముసాయిదా ఓటర్ జాబితాను ఈరోజు ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. జాబితాను రాజకీయ పార్టీలకు, అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఉంచడం జరుగుతుందన్నారు. ఓటర్ జాబితాలో ఓటర్లు, తమ పేర్లను పరిశీలించుకుని ఏమైనా తప్పులు ఉంటే సరిదిద్దు కోడానికి అవకాశం ఉంటుందన్నారు. ఫిబ్రవరి 8వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ముసా యిదా జాబితాలో తప్పులు గుర్తిస్తే చేయాల్సిన మార్పులను జనవరి 22వ తేదీ నుంచి ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందన్నారు. వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి మార్పులు సవరించి ఫిబ్రవరి 8న తుది జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. ఈ మధ్య కాలంలోనే ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోని వాళ్లకు ప్రత్యేక క్యాంపెయిన్ ఏర్పాటుచేసి దరఖాస్తులు తీసుకోవడం జరుగు తుందన్నారు. మరణించిన వారి పేర్లను లేదా ఈ ప్రాంతం నుండి శాశ్వతంగా ఇతర ప్రాం తాలకు తరలి వెళ్ళిన వారిని గుర్తించి ఫారం 7 ద్వారా పరిశీలన చేసి తగిన ఆధారాలతో పేర్లను జాబితా నుండి తొలగించడం జరుగుతుందని తెలియజేశారు. మరణించిన వారి ధ్రువీకరణ పత్రము లేని పక్షంలో స్థానిక సంస్థల కార్యాలయ రిజిస్టర్లలో నమోదు అయిన జనన మరణాలను వివరాలను పరిగణలోకి తీసుకొని పూర్తి విచారణ అనంతరం పేర్లను తొలగించడం జరుగు తుందన్నారు. రాజకీయ పార్టీలు స్వయంగా తమ బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకావాలని సూచించారు. కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు లేదా పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పు వంటివి ఉంటే ప్రతిపాదనలు ఇవ్వాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రస్తుతం ఉన్న బి.ఎల్. ఒ ల పనితీరును సమీక్షించాలని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు, రాజకీయ పార్టీల నుంచి సీపీఐ(ఎం) తరఫున పరమేశ్వర చారి, బిజెపి తరఫున దాసోజు శ్రవణ్, ఐ ఎస్ సి తరఫున త్రినాథ్, బిఆర్ఎస్ తరఫున సయ్యద్ జమీల్, టిడిపి తరఫున బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

12న ఛలో పార్లమెంట్

-ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్



నవతెలంగాణ- వనపర్తి

దేశ విద్యారంగ పరిరక్షణకు ఈ నెల 12న ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్ తెలిపారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) వనపర్తి జిల్లా కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్ హాజరై మాట్లాడుతూ దేశంలో విద్యారంగాన్ని కాపాడాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఈ నెల12న దేశవ్యాప్తంగా ఛలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పసి వయస్సులోనే విద్యార్థుల పాఠ్య పుస్తకాల్లో మతోన్మాద భావాజాలాన్ని జొప్పిస్తూ విద్యారంగాన్ని కాషాయికరణ చేస్తుందన్నారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో జాతీయ ఉద్యమ నాయకుల చరిత్రను తొలగించి, జాతీయోద్యమంతో సంబంధం లేని హెగ్డే వార్,విడి సావర్కర్ల చరిత్రను పొందుపరుస్తున్నారని, జ్యోతిష్యం, వాస్తు వంటి అశాస్త్రీయ భావజాలాన్ని విద్యార్థుల మెదళ్ళలోకి ఎక్కిస్తూ మొద్దు బారుస్తున్నారని అన్నారు. దేశంలోని కేంద్ర విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కనీస నిధులు కేటాయించడం లేదని, నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా బడా,బహుళ జాతి కంపెనీల ప్రైవేటు యూని వర్సిటీలను ఆహ్వానిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీలను నీరుగార్చే కుట్ర చేస్తున్నారని అన్నారు. అనంతరం చలో పార్లమెంటు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, నాయకులు మల్లేష్, నంద కిషోర్, ప్రవీణ్, లక్ష్మణ్ తదితులున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం : ఎమ్మెల్యే



నవతెలంగాణ - వనపర్తి రూరల్

రేవెల్లి మండల కేంద్రంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 670 ఓట్ల మెజార్టీతో గెలిపించిన రేవల్లి మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే రెండు పథకాలు అమలు చేశామని మిగిలిన గ్యారంటీలు మూడు నెలల్లోనే పూర్తిగా అమలు చేస్తామని ఆయన అన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తు ఫారంలు అందజేశారని గ్రామ ప్రజలందరూ తొందర లేకుండా దరఖాస్తు చేసుకోవాలని ఇది ఇందిరమ్మ రాజ్యమని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎవరి మాటలు నమ్మవద్దని 6 గ్యారంటీలలో ఉన్న మహాలక్ష్మి పథకం ప్రతి ఆడబిడ్డకు 2500 రూపాయలు ఈ నెలాఖరులోగా అమలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత తహసిల్దార్ లక్ష్మీదేవి స్పెషల్ ఆఫీసర్ దేశ నాయక్ గ్రామ సర్పంచ్ గౌతమి జెడ్పిటిసి భీమన్న సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్ ఎంపీటీసీ అంజనమ్మ కోఆప్షన్ సభ్యులు కాజా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సత్యశీల రెడ్డి మండల ప్రెసిడెంట్ వాడల పర్వతాలు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కొనసాగిన ప్రజాపాలన దరఖాస్తులను మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు వాటి వివరాలు శుక్రవారం నుండి కంప్యూటర్లో నమోదు ప్రక్రియ కొనసాగుతున్నది. శనివారం నాటికి 13 గ్రామాలలో 6,549 దరఖాస్తుల రాగా ,ఇతర దరఖాస్తుల కింద 2069 మొత్తంగా 9,158 దరఖాస్తులు వచ్చాయని వాటిలో ఇప్పటివరకు 413 దరఖాస్తులు ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆత్మకూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం శనివారం చివరి రోజు కొనసాగింది. అమరచింత మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ దగ్గర ప్రజా పరిపాలన కార్యక్రమం నిర్వహించారు. ఇటీ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి జ్యోతి పరేసియా హాజరైనారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు తమకు అవకాశం ఉన్న పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామ కార్యదర్శి భాస్కర్ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ప్రజల నుంచి 263 దరఖాస్తులు, మరియు ఇతర రేషన్ కార్డు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమానికి గ్రామంలోని విద్యావంతులు, విద్యార్థులు, ప్రజలకు దరఖాస్తులు పూరించి ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ బాల్రెడ్డి, గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, ఐకెపి శ్రీనివాసులు, వివిధ శాఖల సిబ్బంది ,మరియు గ్రామ అంగన్వాడీ టీచర్ ప్రమీలమ్మ, ఆశా కార్యకర్తలు శాంతమ్మ, గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



వీపనగండ్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన అభయాసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి మండలంలోని 14 గ్రామపంచాయతీలో చివరి రోజు వరకు 800 7 దరఖాస్తులు రావడం, మరో 2065 రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని ఎంపీడీవో కథలప్ప విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. చిన్న దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

మంత్రి జూపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరిక



నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని వల్లభాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్, నాయకులు, కార్యకర్తలు, పుల్గర్ చర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కోటేశ్వర్ రెడ్డి, కార్యకర్తలు కథానాయకుడు భోజనం రెండు గ్రామాల నుంచి 25 మంది నాయకులు, కార్యకర్తలు మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమాక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి కాంగ్రెస్ పార్టీ నాయకులు తీసుక వెళ్లాడు. మండల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ మండల సమస్యలను పరిష్కారం చేసి మండల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుంది అని హామీ ఇవ్వడం జరిగింది అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వల్లభాపురం గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి, నాయకులు నరసింహ, శ్రీనివాసులు పాల్గొన్నారు

మత్సకార సంఘం అధ్యక్షుడిగా చీర్ల లక్ష్మయ్య



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ మత్స్యకార సంఘం అధ్యక్షుడిగా చీర్ల లక్ష్మయ్య తో పాటు ఉపాధ్యక్షులుగా చింతకుంట రాములు, కార్యదర్శిగా గొడుగు రాములు,డైరెక్టర్లుగా గొడుగు కుర్మన్నరాములు,చీర్ల మహేందర్,చంద్రయ్య, చిన్న కుర్మన్న, దర్గకాడి చంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘం సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా శనివారం నాడు ఎన్నికైన నూతన కమిటి సభ్యులను మాజీ ఎంపిపి అక్కల మహదేవన్ గౌడ్ అధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించి అభినందించారు.కార్యక్రమంలో జిల్లా మైనారిటీ కార్యదర్శి ఖాజామైనద్దిన్,గ్రామ అధ్యక్షులు చింతకుంట శేఖర్,నాయకులు రాజవర్ధన్ రెడ్డి,చక్రవర్ధన్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,డాక్టర్ రాములు, ఉద్దొత్తుల రాములు,నాగరాజు యాదవ్, ఖాజాభాయి,రవికుమార్, అరుణ్,విమల్ కుమార్, కల్లుబండి మాసన్న, సంజీవ్, ఖాజారామ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ కు కృషి చేద్దాం

నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత పట్టణంలో శనివారం మాజీ అడ్వకేట్ జనరల్ డి ప్రకాష్ రెడ్డి తన స్వగృహంలో లో వివిధ పార్టీల నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఆత్మకు రెవెన్యూ డివిజన్ కు అన్ని అర్హతలు ఉన్నాయి కావున అందరు సహకరిద్దామని చర్చించారు. కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్ ,టిఆర్ఎస్ నాయకులు ఎస్సేప రాజు, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఆయుబ్ ఖాన్, మండల నాయకులు మహేందర్రెడ్డి , పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలో నిర్వహించే గ్రూప్ -1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 ఉద్యోగాలకు ఫౌండేషన్ కోర్సు ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు వనపర్తి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వనపర్తి జిల్లాకు చెందినవారై డిగ్రీ అర్హత సాధించిన నిరుద్యోగ యువతీ యువకులు ఆన్లైన్లో బీసీ స్టడీ సర్కిల్ వెబ్ సైట్ %https://studycircle.cgg.Gov.in/tsbcw. Index. do% ద్వారా ఈనెల 8వ తేదీ నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థి కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షలకు మించరాదని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎస్ ఎస్ సి, ఇంటర్, డిగ్రీ, లేటెస్ట్ క్యాస్ట్, ఇన్కమ్, ఆధార్ కార్డ్ ఫోటోలను ఆన్లైన్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. అభ్యర్థుల ఎంపిక విధానం రిజర్వేషన్, డిగ్రీ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని పేర్కొన్నారు. అమలులో ఉన్న నిబంధనల ప్రకారం స్టడీ మెటీరియల్ అందజేస్తారని తెలిపారు. గతంలో ఉచిత శిక్షణ తీసుకున్న అభ్యర్థులు మళ్లీ ఉచిత శిక్షణకు అనర్హులని ప్రకటించారు. ఇతర వివరాలకు 08546-293022, 9908560268 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.



మాదక ద్రవ్యాల మీద పోస్టర్ విడుదల

కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ ఆఫీస్ మీటింగ్‌లో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల మీద నిఘా పెట్టి జిల్లాలో ఎటువంటి మాదకద్రవ్యాలు సరఫరా కాకుండా చూడాలని, "మాదక ద్రవ్యాలతో మసి వాటిని మానేస్తే జీవితం ఖుషి" అని పోస్టర్ విడుదల చేసి జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్స్ అందరికీ మాదక ద్రవ్యాల అరికట్టడం ఎలా అనే దాని మీద దిశ నిర్దేశం చేశారు. అలాగే మాదక ద్రవ్యాల మీద స్పెషల్ డ్రైవ్‌నీ కూడా త్వరలో నిర్వహించ బోతున్నామని ఎస్పీ తెలిపారు.

'బహుజన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి'



కందనూలు : స్త్రీనిధి సంస్థలో బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ స్త్రీ నిధి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శనివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. సంస్థలో కెరీర్ అడ్వాన్స్మెంట్ విషయంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సిబ్బంది వివక్షను ఎదుర్కొంటున్నారని నిర్ణయాత్మక స్థానాలలో అర్హత ఉన్నప్పటికీ కొన్ని వర్గాల వారికి ప్రాధాన్యత దక్కుతుందని, అదేవిధంగా సంస్థలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సిబ్బందికి న్యాయం జరిగేలా చూసేందుకు మద్దతు ఇవ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించిన బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రభుత్వం దృష్టికి బిసి, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యలను తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తానని తెలిపినట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు.

మృతురాలి కుటుంబాన్ని ఆర్థిక సాయం

వంగూరు : కాంగ్రెస్ నాయకులు. వంగూరు మండలం వెలుమలపల్లి గ్రామంలో చెనమోని లక్ష్మమ్మ(60) అనే మహిళ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తెల్లవారుజామున మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉడుత మల్లేష్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన మండల నాయకులు



వెల్దండ : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శనివారం డా.బీఆర్.అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలో యువజన కాంగ్రెస్ మండల నాయకుడు చింతల మహేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ హర్షవర్ధన్ యాదవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



ఉప్పునుంతల : ఉప్పునుంతల కేంద్రం హైస్కూల్లో శనివారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) 2024 సంవత్సరపు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తపస్ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఉద్యోగులకు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, బకాయిగా ఉన్న మూడు డీఏలను విడుదల చేయాలని, పీఆర్సీని అమలు చేయాలని, పండిట్ పీటి పోస్టులను ఉన్నతీకరించాలని, 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లకు చొరవ చూపాలని, అన్ని పాఠశాలలలో స్వీపర్లు, స్కావెంజర్లను నియమించాలని అదేవిధంగా అన్ని పాఠశాలలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్తును అందించాలని కోరారు. రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం విద్యా రంగ సమస్యలను సత్వరమే పరిష్కరించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగర శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి జగదీశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్, మండల గౌరవ అధ్యక్షులు నాగేశ్వరరావు, మండల తపస్ అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రాజేష్, సభ్యులు మహేష్, మల్లారెడ్డి, అనురాధ, అనసూయ, చంద్రశేఖర్,భాస్కర్ రాజు మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేదరి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

కందనూలు : జిల్లా కేంద్రంలోని రామాలయం వేదికగా శనివారం జరిగిన నాగర్‌కర్నూల్ పట్టణ మేదరి సంఘం ఎన్నికలలో పట్టణ అధ్యక్షునిగా పులి వీరేష్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా కందుల సాయి కృష్ణ కోశాధికారిగా తోకల సూర్యనారాయణ ప్రచార కార్యదర్శిగా పుట్ట తిరుపతయ్య లను నాగర్కర్నూల్ పట్టణ మేదరి సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కొండలయ్య ప్రధాన కార్యదర్శి పిన్నంశెట్టి శ్రీనివాసు కోశాధికారి పోలేపల్లి చంద్రరాజు ప్రచార కార్యదర్శి పులి మల్లేష్ లు పాల్గొన్నారు. నాగర్కర్నూల్ పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల సాయి కృష్ణ మాట్లాడుతూ మేదరులు వెదురుపై ఆధారపడి జీవించే వారని ప్రభుత్వం ఈ విషయం లో చొరవ చేసుకొని కొల్లాపూర్ లో గల ప్రభుత్వ వెదురు డిపోను వెంటనే తెరిపించి వాటిని ప్రభుత్వం ద్వారా సబ్సిడీ ధరకు మేదరులకు అందరికీ సంవత్సరానికి 2000 చొప్పున ఉచితంగా వెదురు పంపిణీ చేయాలని అలాగె మెదరి ఫైనాన్స్ కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

దైవ చింతనతోనే సన్మార్గం : సర్పంచ్

నవతెలంగాణ-ఊర్కొండ

దైవ చింతనతోనే సన్మార్గం అలవర్తుందని ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలని సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని జకినాలపల్లి గ్రామంలో అయోధ్య రామమందిరానికి సంబంధించిన తల్వాలు ఇంటింటికి అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రేమ శాంతి దయాగుణం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, చంద్రయ్య, రామ్ గోపాల్ రెడ్డి, జంగయ్య, గెల్వయ్య, లక్ష్మమ్మ, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఖాళీ బూడిద అయిన సామాన్లు

నవతెలంగాణ-వంగూరు



మండలంలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన ఎర్ర రాములు వీఆర్‌ఏ ఇంట్లో శుక్రవారం రాత్రి షార్ట్ సర్క్యూట్ గురై ఫ్యాన్లు, టీవీ, ఫ్రిడ్జ్, కుట్టు మిషన్‌తో పాటు బట్టలు ఖాళీ బూడిది అయిన సంఘటన చోటు చేసుకున్నది. వారి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం రోజువారిగా లైట్లు, ఫ్యాన్ వేసి ఉండడంతో షార్ట్ సర్క్యూట్ గురై వంట సామాన్లుతో పాటు గోడలు బీటలు రావడం లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రభుత్వం గుర్తించి మాకు ఆర్థిక సహాయాన్ని అందజేయాలని వారు కోరారు.

భూములకు సంబంధించిన ధరణీ పెండింగ్ ఫైల్స్ లేకుండ చూడాలి : ఏఓ



కందనూలు : భూములకు సంబంధించిన ధరణీ పెండింగ్ ఫైల్స్ లేకుండ చూడాలని ఏఓ చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఎన్ఐసీ వీసీ సమావేశం హాల్లో ఏర్పాటు చేసిన సిబ్బంది సమావేశం లో ఆయన మాట్లాడారు. ఆయా శాఖలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావా లన్నారు. ముఖ్యంగా ఆయా శాఖలలో రిజిస్టర్లు సక్రమంగా ఉండాలని ఆదేశాలు జారి చేశారు. సమయపాలన పాటించాలని ఆదేశాలు జారి చేశారు. జాప్యం లేకుండ రోజువారి రిపోర్ట్స్ తయారు చేయాలన్నారు. అనంతరం ఎన్ఐసీ కేంద్రాన్ని పరిశీలించారు. హర్షద్‌తో మాట్లాడుతూ లేబరేటరీ సమస్యలు లేకుండ చూడాలన్నారు. సమస్యలు లేకుండ సరైన రికార్డులు రూపొందించాలని చెప్పారు. నైట్ డ్యూటీ చేసే వారు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌హెచ్ సూపరింటెండెంట్ కార్తీక్, సీ-సెక్షన్ సూపరింటెండెంట్ జాకీర్ అలీ తదితరులు ఉన్నారు.

కొత్త గ్రామంలో అర్ధరాత్రి దొంగల బీభత్సం..

- తాళం వేసిన 16 ఇండ్లలో చోరీ.. మరో ఇంటిలో ప్రయత్నం..
- 4లక్షలకు పైగా నగదు, 8 తులాల బంగారం, వెండి వస్తువులు అపహరింత..
- నమూనాల సేకరించిన క్లూస్ టీం..

నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని కొత్త గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. తాళం వేసిన ఇండ్లే లక్ష్యంగా గుర్తుతెలియని దుండగులు తాళాలు విరగ్గొట్టి ఇళ్ల లోకి ప్రవేశించి బీరువాలు పగలగొట్టి చోరికి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే.. కొత్త గ్రామానికి చెందిన కడారి పార్వతమ్మ తన కూతురు కొడుకు పుట్టినరోజు వేడుకలకు తన కొడుకు గణేష్ తో కలిసి శుక్రవారం సాయంత్రం ఊరెళ్లింది. ఇదే అదునుగా భావించిన దొంగలు శుక్రవారం అర్ధరాత్రి సమయంలో తాళాలు పగలగొట్టి ఇంట్లోని బీరువా ధ్వంసం చేసి బీరువాలోని రూ. 3.80 లక్షలు ,5 తులాల బంగారు వస్తువులు తీసుకెళ్లినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రధానంగా తాళాలు వేసిన ఇండ్లనే టార్గెట్ చేస్తూ గుర్తు తెలియని దుండగులు శుక్రవారం అర్ధరాత్రి గ్రామంలోని ఎస్సీ కాలనీలో నివాసముంటున్న ముంగళి శెట్టి జంగమ్మ , ఇంట్లో 1తులం బంగారం పత్తిలు ,



20 తులాల వెండి గొలుసులు , కవాటి కృష్ణయ్య ఇంట్లో 2 తులాల పైన ఉండే రెండు జతల కమ్మలు , బచ్చుల అక్కమ్మ ఇంట్లో రూ 20 వేల నగదు , బంగారు చేవుల పుల్లలు , తిరుమన్ దాస్ అనసూయ ఇంట్లో రూ 11 వేల నగదు , 5 తులాల వెండి గొలుసులు ,బూత్కూరి వెంకటమ్మ ఇంట్లో రూ. 4వేల నగదు , బూత్కూరి యాదమ్మ రూ. 2 వేలు , ముంగలి శెట్టి పద్మ ఇంట్లో బీరువా ఇస్తే ఎందుకు ప్రయత్నించగా బీరువా తెరుచుకోలేదు. అలాగే ముంగలి శెట్టి లక్ష్మమ్మ



ఇంట్లో , ముంగలి శెట్టి లక్ష్మమ్మ శ్రీరాములు , ముంగలి శెట్టి వెంకటయ్య ఇంట్లో కొన్ని డాక్యుమెంట్స్ , కొప్పు చైతన్య ఇంట్లో 14 తులాల వెండి వస్తువులు , షాంపూరి చంద్రయ్య ఇంట్లో , చోరీలకు పాల్పడ్డారు. అలాగే శ్యంపురి యాదయ్య ఇంట్లో చోరీ చేసేందుకు ప్రయత్నించి తాళం ధ్వంసం చేసేందుకు ప్రయత్నించి వదిలేసి వెళ్లారు. సమాచారం తెలుసుకున్న వెల్దండ సీఐ జెట్టి సోమ నరసయ్య , ఎస్ఐ కుమారస్వామి సంఘటన స్థలానికి వెళ్లి జిల్లా కేంద్రం నుంచి క్లూస్ టీమ్ ను రప్పించి దుండగుల ఆధారాలను సేకరించారు. కేసు నమోదు చేసి అతి త్వరలో కేసును పూర్తి చేసామని పోలీసులు పేర్కొన్నారు.

ఆరు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలి : జడ్పీటీసీ







నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

ఆరు గ్యారెంటీలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ జూపల్లి భాగ్యమ్మ అన్నారు. కొల్లాపూర్ మండలం రాముపురం, పెంట్లవెల్లి మండలం చింతలపల్లి గ్రామాలలో శనివారం ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి ఆరు గ్యారెంటీల దరఖాస్తులను కొల్లాపూర్ జడ్పీటీసీ జూపల్లి భాగ్యమ్మ, జూపల్లి రఘుపతిరావు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజల పాలనకు తొలి అడుగు పడిందన్నారు. అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు, మాజీ, ప్రస్తుత ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : రాష్ట్రంలోని ప్రజలందరూ ఆర్థికంగా ఎదగాలని, ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనను ప్రవేశపెట్టాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చంద్రబండ తండాలో నిర్వహించిన ప్రజా పాలనలో ఎంపీపీ, జడ్పీటీసీలు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యూసఫ్ అలీ, ఎంపీడీవో కృష్ణయ్య, స్థానిక సర్పంచ్ రామ్‌లాల్ నాయక్, ఉప సర్పంచ్ రవినాయక్, మాజీ సర్పంచ్ బాలు ప్రజాప్రతినిధుల సీనియర్ నాయకులు యువకులు పాల్గొన్నారు.

ఊరుకొండ : తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టడం సంకలనాత్మకమని ఉమ్మడి మిడ్జిల్ మండలం నుండి జడ్పీటీసీగా గెలుపొంది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అతి తక్కువ కాలంలో నియమితులు కావడం హర్షదాయకమని నర్సంపల్లి సర్పంచ్ గుల్ దాస్ నిరంజన్ గౌడ్ అన్నారు. శనివారం ఊరుకొండ మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామంలో సర్పంచ్ వాగులాస్ నిరంజన్ గౌడ్ అధ్యక్షతన మండల అధికారుల సమక్షంలో ప్రజాపాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు రామచంద్రయ్య, వెంకటేశ్వర్లు, పాషా, సిబ్బంది సావిత్రి, మణెమ్మ, పరమేశ్వరి, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండలం పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయ హస్తం ఆరు గ్యారెంటీలను గత నెల 28 నుండి ప్రారంభించి ప్రణాళికగా వివిధ గ్రామాలలో భాగంగా అధికారులు స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్, ఎమ్మార్వో తబితారాణి, ఎంపీడీవో లక్ష్మణ్ రావు, ఎంపీఓ నారాయణ, పంచాయతీ సెక్రెటరీలు, వివిధ సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది ఎనిమిది రోజులుగా ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొంటూ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. శనివారం రాయిచెడు గ్రామపంచాయతీలో ఎంపీఓ నారాయణ, లక్ష్మాపూర్ ఎంపీడీవో లక్ష్మణరావు, పూర్య తాండ గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ ప్రజా పాలన కార్యక్రమాలను సందర్శించారు. ఈ ప్రక్రియ నాలుగు నెలలకు ఒకసారి ప్రారంభిస్తామని, ఎవరైతే దరఖాస్తులు చేసుకోని వారు ఉంటారో ఎవరు ఆందోళన పడొద్దని నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామన్నారు.

వెల్దండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంతో పేద ప్రజలకు లబ్ధి చేకూరనుందని పోచమ్మ గడ్డ గ్రామ సర్పంచ్ వరలక్ష్మి పంతుల నాయక్ పేర్కొన్నారు. శనివారం పోచమ్మ గడ్డ గ్రామ పంచాయతీ కార్యాలయంలో, చెదురుపల్లి గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. పోచమ్మ గడ్డ తండాలో జిల్లా డీఆర్డీఏ పీడీ నర్సింగరావు పాల్గొని పరిశీలించారు. అధికారులు పకడ్బందీగా దరఖాస్తుల పరిశీలన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీఎం రాములే నాయక్, ఆర్ఐ శంకర్ నాయక్, ఏపీవో ఈశ్వర్‌జీ, ఈసీ దేవేందర్ గౌడ్, ఐసీడీఎస్ సూపర్వైజర్ అశ్విని, కార్యదర్శులు సురేందర్ రెడ్డి, మురారి చారి, ఫయాజ్, స్వప్న, లింగస్వామి, సహదేవ్, మైపాల్ తో పాటు ప్రజలు పాల్గొన్నారు.





ధరణి ఆపరేటర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ధరణి జిల్లా కో-ఆర్డినేటర్ సంపత్‌కుమార్

నవతెలంగాణ- కందనూలు

9 నెలలుగా తమకు రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని నాగర్‌కర్నూలు జిల్లా ధరణి కో-ఆర్డినేటర్ సంపత్‌కుమార్ జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ మేరకు ఆయన శనివారం విలేకరులకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. నాగర్‌కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండల తహశీల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల కొరకై ఇతరత్రా భూ సంబంధిత సమస్యలపైన జిల్లా కలెక్టరు కార్యాలయం నందు విధులు నిర్వహించుటకై 23.05.2018న సుమారుగా 23మంది కంప్యూటర్ ఆపరేటర్స్ (ఎఫ్‌టీఎస్-ధరణి), జిల్లా కో-ఆర్డినేటర్లు (డీసీ)లుగా తమను నియమించడం జరిగిందన్నారు. మా యొక్క జీత భత్యాలు 23.05.2018 నుండి 15.07.2021 వరకు రూ.9,878 లుగా చెల్లించారు. 16.07.2021 నుండి నేటి వరకు రూ.11,070 లుగా చెల్లిస్తున్నారు. కాని ఏ ఒక్క నెలలో కూడా సక్రమంగా మాకు జీతాలు చెల్లించలేదన్నారు. ఇందువలన ఇంత తక్కువ గల ప్రతి నెల జీతం చెల్లించక రవాణా, కుటుంబ పోషణ భారముగా మారుతున్నది.



ఇందువలన తమరు దయాదృష్టిలో ఈ క్రింది విషయాలని అమలుపర్చుటకు తమరి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు మంజూరు చేయించాలన్నారు. కావున తమరు చొరవ తీసుకుని పైన కోరినటువంటి ధరణి కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను తమరు దయతో పరిష్కరించి ఇట్టి విషయాలు మాకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ధరణి ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషపై విద్యార్థులు పట్టు సాధించేలా కృషి చేయాలి : డీఈఓ

నవతెలంగాణ- కందనూలు

విద్యార్థులు మాతృ భాషపై ప్రావీణ్యం సాధించేలా పండితులను డీఈఓ గోవిందరాజులు సూచించారు. శనివారం నాగర్‌కర్నూల్ డీఈఓ కార్యాలయంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను డీఈవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భాషపై పట్టు సాధిస్తే ఇతర భాషలపై పట్టు సాధించేందుకు మక్కువ పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రూప్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ పదోన్నతి లేని భాషాపండితులు, ప్రభుత్వ ఉద్యోగమంటే సర్వీసులో చేరాక రెండు ప్రమోషన్లు తప్పనిసరి. కానీ, భాషా పండితుల విషయంలో దశబ్దాల కాలం నుండి ఇది అమలు కావడం లేదు ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడో ద్వితీయ శ్రేణిభాషా పండితులుగా నియమితులై వారు, ఎలాంటి పదోన్నతులు పొందకుండా పదవీ విరమణ చేస్తున్నారని, 2017లో ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ భాషా పండితులకు 15 రోజులలో ప్రమోషన్లు ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించారు. 6ఏళ్ళు గడిచినా పండితులకు పదోన్నతులు రాలేదని, నూతన ప్రభుత్వం ఈ ఏడాది తప్పనిసరిగా భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్‌గా ఉన్నతీకరణ చేసి



సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియ మొదలుపెట్టినట్లయితే భాషా పండితుల కల సాకారం అవుతుందన్నారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం భాషా పండితుల అప్‌గ్రేడేషన్‌పై ఆర్డినెన్స్ తీసుకువచ్చి, పండిట్ వ్యవస్థను రద్దుచేసి అందరికీ స్కూల్ అసిస్టెంట్‌గా అప్ గ్రేడ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి డిఈవోలు ఆ విధంగా నివేదికలు సమర్పించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విజయ్‌కుమార్, శ్రీనివాసులు పండితులు వెంకట్రాములు, శ్రీనివాసులు, మల్లయ్య, భాస్కరాచారి, కిషోర్ కుమార్, రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు.

(దేశీ) కోర్సు విజయవంతం

నవతెలంగాణ- కందనూలు

జిల్లాలో 2021-22 సంబంధించి దేశీ కోర్స్ విజయవంతంగా పూర్తి చేసిన 39 ఎరువులు, పురుగుమందుల డీలర్లకు మేనేజ్ సంస్థ జారీ చేసిన సర్టిఫికెట్స్ ప్రదానం చేయడమైనది. ఎరువులు, పురుగు మందుల దుకాణ దారులకు కెమిస్ట్రీ డిగ్రీ ఉన్న కోర్స్ లేదా వ్యవసాయ డిప్లొమా లేదా వ్యవసాయ డిగ్రీ ఉండాలని కేంద్రం 2018 అక్టోబర్ లో ఆదేశాలు జారీ చేసింది. అలా లేని డీలర్లు మేనేజ్, హైదరాబాద్ సంస్థ నిర్వహించే దేశీ కోర్స్ చేయాలని ఆదేశించింది. ఈ దేశీ కోర్స్‌లో డీలర్లకు వారానికి ఒకరోజు చొప్పున సంవత్సరానికి 48 క్లాసులు నిర్వహిస్తుంది. చివరగా పరీక్ష పెట్టి ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ జారీ చేస్తుంది. 2021-22లో అచ్చంపేట డివిజన్లో దేశీ కోర్స్ నిర్వహించడమైనది. 40మంది డీలర్లకు గాను 39 మంది డీలర్లు చివరి పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు.వారికి నేడు సర్టిఫికేట్లు నేడు ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగర్‌కర్నూల్. చంద్రశేఖర్ ప్రదానం చేశారు. ఈ



కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి రమేష్, పాలెం అగ్రికల్చర్ కాలేజ్ డీన్ పుష్పవతి, కేవీకే కో-ఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి, ఆర్ఏ ఆర్ఎస్ పాలెం సైంటిస్ట్ శశిబుషన్, ఫెసిలిటేటర్ శివ రాజప్ప, ఏవోలు కృష్ణయ్య, శివ, నరేష్, జూనియర్ అసిస్టెంట్‌లు ప్రవీణ్, భవాని పాల్గొన్నారు.



వెల్దండ బీసీ హాస్టల్ వార్డెన్‌గా రామకృష్ణ..

నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంలోని బీసీ వసతి గృహ నూతన వార్డెన్‌గా రామకృష్ణ నియమితులయ్యారు. ఊరుకొండ వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ శనివారం వెల్దండ వార్డెన్‌గా రామకృష్ణ బాధ్యతలు చేపట్టారు. వార్డెన్ చిలుకమ్మ రామకృష్ణకు బాధ్యతలు అప్పగించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఈ సందర్భంగా వార్డెన్ రామకృష్ణ తెలిపారు.

బాధితురాలికి బర్రెలక్క ఆర్థిక సహాయం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

సికింద్రాబాద్ అల్వాల్‌లో నివసిస్తున్న లక్ష్మి వయసు 35ఏళ్లు ఆమెకు క్యాన్సర్ 3 స్టేజ్‌లో ఉందని, లక్ష్మికి తల్లిదండ్రులు కూడా లేరని ఆమెకు ఇద్దరూ ఆడపిల్లలుఉన్నారని వారిలో ఒక కూతురు క్యాన్సర్ వ్యాధితో మరణించిందని, పెద్ద కూతురు నవ్యశ్రీ అనారోగ్యంగా ఉంటుందని స్నేహితుల ద్వారా తెలుసుకున్న బర్రెలక్క శిరీష బాధితురాలి ఇంటికి వెళ్లి పరమాశించి వారికి ధైర్యాన్ని చెప్పి రూ.20వేలు ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేసినట్లు ఆమె తెలిపారు. ఆమెతో పాటు వేదాంత్ అనే వ్యక్తి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారని ఆమె తెలిపారు. ఆపద సమయంలో మనసుతో ఆర్థిక ఆర్థిక సహాయం చేసి ఉదారతను చాటుకున్న బర్రెలక్క శిరీషకు అదే విధంగా వేదాంతకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

నూతన వధువు, వరులను ఆశీర్వదించిన ఎంపీపీ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండలం పరిధిలోని మర్రికల్ గ్రామంలో జరిగిన వివాహ వేడుకకు శనివారం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, జెడ్పీటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ హాజరై నూతన వధూవరులైన పల్లెమోని మహేష్, శిరీషలను ఎంపీపీ శ్రీ సూర్య ప్రతాప్ గౌడ్ , జడ్పీటీసీ శ్రీమతి మేకల గౌరమ్మ,చంద్రయ్య యాదవ్ ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయంమాజీ చైర్మన్ విష్ణు ,సర్పంచ్ కురుమయ్య, సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ మెరుగు రాజు, గదారి చంద్రశేఖర్ , శ్రీనివాస్ , సుదర్శన్ రెడ్డి, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.



ఘనంగా వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

గట్టు : మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఉత్సవాల సందర్భంగా మాచర్ల గ్రామంలోని శనివారం జిల్లా పరిషత్ పాఠశాలలో మాచర్ల గ్రామ యూత్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ను కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్ జడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంతు నాయుడు, సింగల్ వండర్ చైర్మన్ వెంకటేష్, గ్రామ సర్పంచ్ పిజి సిద్ధి రామప్ప పాల్గొని వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి మారుమర గ్రామాలలోని ఇలాంటి పెద్ద టోర్నమెంట్ పెట్టడం వల్ల ఎంతో సంతోషం ఇస్తాయని వారు తెలియజేసారు అంతేకాకుండా గెలుపు ఓటమి సహజం కనుక ఎవరు కూడా గొడవ పడకుండా మంచి వాడాలని తెలియజేశారు వారితోపాటు గట్టు మండల మైనార్టీ అధ్యక్షుడు అలీ మాజీ సింగల్ విండో చైర్మన్ రాముడు టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి టిఆర్ఎస్ నాయకులు రాజు గౌడ్ ఆనంద్ రాజ్ ఉపసర్పంచ్ చురుకుందు వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

8న మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ఊట్కూర్

ఈనెల 8న మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం రెండు గంటలకు ఉంటుందని ఎంపీడీవో రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి హాజరవుతారన్నారు ఈ సమావేశానికి జడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీ లు సర్పంచ్ లు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు

గడప గడపకు శ్రీరాముని అక్షంతల పంపిణీ



మరికల్ : మరికల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో శనివారం నాడు శ్రీశ్రీశ్రీ అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలను గ్రామాల్లోని గడపగడపకు రామభక్తులు పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. శనివారం మండలంలో పలు గ్రామాలలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరాముని అక్షంతలు గ్రామంలో గడపగడపకు భక్తుల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. మరికల్ మండలంలోని అప్పంపల్లి, పెద్ద చింతకుంట, వెంకటాపూర్, ఎలిగండ్ల, పసుపుల, ఇబ్రహీంపట్నం, తీలేరు, రాకొండ, ఎగ్లాస్పూర్, జిన్నారం, చిత్తనూర్, పలు గిరిజన తండాలలో శ్రీరాముని అక్షంతల పంపిణీ కార్యక్రమాన్ని శ్రీరాముని భక్తులు, విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, కార్యవర్గ సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు, పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.

అంత్యక్రియలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఊట్కూర్

మక్తల్ పట్టణంలో పీఈటీ గోపాల్ సతీమణి మృతదేహానికి మక్తల్ నియోజక వర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పూలమాలతో నివాళులర్పించారు అంత్య క్రియలో పాల్గొన్నారు అలాగే ఊట్కూర్ మండల పరిధిలోని నిల్ గుర్తి గ్రామంలో శంకర్ మృతి దేహాన్ని పూలమాలతో నివాళులు అర్పించారు.

2023-24 ఇంటర్మీడియట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

గట్టు : మండల కేంద్రంలోని సంక్షేమ గురుకుల పాఠశాలలో 2023-24 విద్య సంవత్సరానికి గాను ప్రస్తుతం చదువుతున్న పదోతరగతి విద్యార్థులకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి దరఖాస్తు చేసుకోవాలని సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శనివారం నాడు ప్రకటన తెలియజేశారు ఈనెల 15 తేదీ వరకు అప్లికేషన్ పెట్టుకోవాలని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రకటన.

ఉమ్రా పోయి వచ్చిన వ్యక్తికి సన్మానం



నవతెలంగాణ-ఊట్కూర్

ఊట్కూర్ మండల కేంద్రానికి చెందిన కుర్షిత్ సాబ్ మక్కా మదీనాలో ఉమ్రా చేసి వచ్చిన సందర్భంగా శనివారం సాయంత్రం మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి కుర్షిత్ సాబ్ కు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలోఊట్కూర్ మండల కాంగ్రెస్ సీనియర్ యువ నాయకులు కొక్కు శంకర్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు లింగం కాంగ్రెస్ మైనార్టీ నాయకులు జలాల్ అర్షత్ అన్వర్ పగిడిమారి ఆలీం తోపాటు తదితరులు పాల్గొన్నారు

ఆంజనేయ స్వామి గుడికి గంట విరాళం



నవతెలంగాణ-గట్టు

మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ మాచర్ల చెన్నకేశవ స్వామి జాతర సందర్భంగా దశమి కట్ట ఆంజనేయస్వామి గుడికి 11 కేజీల గంట ప్రధానం చేసిన కర లక్ష్మయ్య గాళ్ళ లక్ష్మన్న గంట విలువ 11,500 రూపాయలు పూజారి అందజేశారు వారికి వారి కుటుంబానికి శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉంటాయని పూజారి తెలియచేశారు.

ప్రత్యేక ఓటర్ జాబితా విడుదల



జోగులాంబ గద్వాల : ప్రత్యేక సవరణ ఓటర్ల జాబితాను అదనపు కలెక్టర్‌లు అపుర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాస్‌లతో కలిసి జాబితాను జిల్లా కలెక్టర్ బీ.ఎం.సంతోష్ విడుదల చేశారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో రాబోయే ఎన్నికలు-2024 కోసం రాజకీయ ప్రతినిధులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్లు అపుర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు ప్రత్యేక ఓటర్ జాబితాను విడుదల చేశారు. ఈ నెల 22 వరకు మార్పులు, చేర్పులు, సవరణలు ఉంటే సంబంధిత తహసిల్దార్లు, బీఎల్ఓలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సవరణ జాబితాపై వచ్చిన ఫిర్యాదులు, సమస్యలను స్వీకరిస్తామన్నారు. ఫిబ్రవరి 8న తుది జాబితా విడుదల అవుతుందని తెలిపారు. అనంతరం పీజేపీ క్యాంపు ఆవరణలో ఉన్న ఈవీఎం గోడౌను రాజకీయ ప్రతినిధుల సమక్షంలో ఓపెన్ చేసి ఈవీఎంలు, వీవీ ప్యాట్లను స్కాన్ చేసి ఎన్నికలకు సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, సీ-సెక్షన్ సుపరింటెండెంట్ నరేష్, ఆర్ఐ వెంకటేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయ ఏర్పాటుకు స్థల పరిశీలన

- కొడంగల్ నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ
- రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని, కలెక్టర్ శ్రీ హర్ష

నవతెలంగాణ-కోస్గి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదుని, నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. శనివారం కోస్గి మున్సిపాలిటీ పరిధిలో పర్యటించారు. విశ్వవిద్యాలయాల ఏర్పాటు కోసం కావలసిన ప్రభుత్వ భూములను పరిశీలించారు. నాగసాన్పల్లి లోని సర్వే నెంబరు 1298లో ఉన్న ప్రభుత్వ



భూమిని, పూర్వ కోసిగి మండలంలోని హకీంపేట గ్రామంలో సర్వే నెంబరు 252 లో ఉన్న భూములను కలెక్టర్ శ్రీహర్ష, కడ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి పరిశీలించారు. సుమారు 150 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి విశ్వవిద్యాలయంతో పాటు, ఉన్నత విద్య సంస్థల ఏర్పాటు చేయనున్నామని సూచించారు. స్థానికంగా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా అవసరమైన వనరులు, ఏర్పాటు చేసే పరిశ్రమలకు కావలసిన స్థలాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని ఓ ప్రైవేటు ఐటిఐ కళాశాలను సందర్శించి అందిస్తున్న కోర్సులు, స్థానికంగా లభిస్తున్న ఉపాధి అవకాశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తుల ఆన్లైన్ నమోదును పరిశీలించారు. ఇందులో తాసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శశిధర్, రెవెన్యూ ,మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

మందుల కొరత లేకుండా చూడాలి : కలెక్టర్

నవతెలంగాణ-నారాయణపేట టౌన్

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల కొరత లేకుండా చూడాలని



నారాయణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పరిశుభ్రతను పాటించాలన్నారు. స్టాఫ్ నర్సుల పనితీరు మరింత మెరుగు పడాలన్నారు. కొత్త వైద్యుల నియామకం ఎంత వరకు వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించి ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కోస్గి ఆస్పత్రికి పరికరాలు వచ్చాయా ? అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టి కి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్ కుమార్, అర్ఎంఓ పావని తదితరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగించాలి

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

నవతెలంగాణ- జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలో శనివారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బి.ఎం.సంతోష్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రజాప్రతినిధులుతో కలిసి గత ప్రభుత్వంలో అమలైన వంటి సంక్షేమ పథకాలను కొనసాగించాలని వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూర్వకంగా రద్దు చేసేందుకు పూనుకున్నది. కావున గతంలో లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ ఇచ్చినవి వాటిని కొనసాగించాలి. అలాగే గద్వాల నియోజకవర్గంలోని గద్వాల పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేపట్టిన లబ్దిదారులకు ఎంపిక సైతం జరిగినది. ఎంపిక లబ్దిదారులకు ఇల్లు స్వాధీనం చేయాలి అలాగే గొర్రెల పథకంలో భాగంగా డీడీలు కట్టిన వారికి తక్షణమే గొర్రెలు అందించేందుకు చర్యలు చేపట్టాలి, దళిత బంధు, బీసీ బందు లబ్దిదారులకు అందించాలి. అలాగే గత ప్రభుత్వంలో ఎంపిక చేసిన గృహలక్ష్మి లబ్దిదారులకు వెంటనే సహాయం అందించాలి. అలాగే గద్వాల నియోజకవర్గంలో అభివృద్ధి కోసం గత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జీవో నెంబర్ 354 కింద పట్టణానికి 50 కోట్ల రూపాయలు ప్రతి గ్రామ పంచాయతీకి 10 లక్షల రూపాయలు కేటాయిస్తూ నిధులను విడుదల చేశారు. వీటిని వినియోగించుట కొరకు ఆదేశాలు ఇవ్వాలని



కోరారు. జిల్లా కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బంబు రామన్ గౌడు, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపీపీలు విజయ్, ప్రతాప్ గౌడ్, రాజారెడ్డి, జెడ్పిటిసిలు పద్మ వెంకటేశ్వర్ రెడ్డి, బాసు శ్యామల, రాజశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, రామకృష్ణ నాయుడు, కౌన్సిలర్ మురళి, సర్పంచులు రఘు వర్ధన్ రెడ్డి, మహబూబ్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయుడు, వెంకటేశ్వర్ రెడ్డి, కోటేష్, శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డి, రిజ్వాన్, చంద్రశేఖర్, భగీరథ వంశీ, వినోద్, మధు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్ భద్రతా ప్రమాణలను పాటించండి : ఎస్పీ

నవతెలంగాణ- నారాయణపేట టౌన్

పొగమంచు కారణంగా ట్రాఫిక్ ప్రమాదాలు పెరుగుతున్నందున రోడ్ ప్రమాదాల నివారణకు నారాయణపేట జిల్లా ప్రజలు తగు జాగ్రత్తలు తప్పని సరిగా పాటించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్ పై మంచు ఎక్కువగా ఉన్న సమయాలలో "లో" బీమ్ లైట్ లో వాహనాలను నడపండి, హై-బీమ్‌పై హెడ్‌లైట్‌లను ఉపయోగించకూడదని, పొగమంచు వలన హై బీమ్ హెడ్ లైట్ కాంతిని మంచు తిరిగి ప్రతిబింబిస్తుందని, డ్రైవర్ దృష్టికి ఆటంకం కలిగిస్తుందని కావున వాహనాలను లో "బీమ్‌పై హెడ్‌లైట్‌లను ఉపయోగించాలని తెలిపారు. రోడ్ కనపడు పరిధి (విజిబిలిటీ)100 మీటర్ల కంటే తక్కువగా ఉంటే, కారు ఫాగ్ ల్యాంప్‌ను తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు. పొగమాంచులో నెమ్మదిగా వెళ్ళండి - మీ వాహన వేగాన్ని తగ్గించండని మంచులో విజిబిలిటీ చాలా తక్కువగా ఉన్నందున, మీ పరిసరాలను అంచనా వేయడం కష్టంగా ఉంటుంది, కావున తక్కువ వేగంతో ప్రయాణించాలని తెలిపారు. అలా చేస్తే వాస్తవ రహదారి పరిస్థితులకు తగినంత త్వరగా స్పందించవచ్చునని అన్నారు. ఎదురుగా కారు లేదని స్పీడ్‌గా వాహనాలను నడపకూడదు, పొగమంచు కారణంగా ప్రమాదం జరుగుతుంది, పరిమితిని మించి వాహన వేగాన్ని నడపకూడదని తెలిపారు. పొగమంచు వాతావరణంలో డ్రైవింగ్ చేస్తున్నప్పుడు శ్రద్ధగా ఎదు రుగా వస్తున్న వాహన శబ్దాలను వినాలని, దట్టమైన పొగ మంచు సమయంలో రోడ్ కనిపించని సంద ర్భాలలో వాహనాల టైర్లు మరియు హారన్ల శబ్దాలు దూరాన్ని అంచనా వేయడంలో మీకు సహాయ



పడతాయని, వాహనంలో సంగీతాన్ని నిలిపి వేయండి మరియు రహదారి శబ్దాలను వినాలన్నారు. పొగమంచు గుండా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మీ యొక్క నిర్దిష్ట లేన్‌కు కట్టుబడి ఉండటం మంచిదని, వాహనాలు నడిపే సమయంలో కచ్చితంగా సీట్ బెల్ట్, హెల్మెంట్ ధరించాలని, ఇండికేటర్స్ ఫాగ్ లైట్స్ హాజర్డ్ లైట్స్ ఉపయోగించాలని ఎస్పీ సూచించారు. మీ మీద మీ జీవితమే కాదు, మీ కుటుంబ సభ్యుల జీవితాలు ఆధారపడి ఉంటాయి దయచేసి నెమ్మదిగా ప్రయాణించండి మీ అమూల్యమైన ప్రాణాన్ని కాపాడుకోండని ఎస్పీ కోరారు.

కాలిపోయిన మీటర్ల పైన పడిన చార్జీలను రద్దు చేయండి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-ఉండవల్లి

వినియోగదారులు పెట్టిన మీటర్లు అకస్మాతమే కాలిపోయిన వెంటనే చార్జీలను రద్దు చేయాలని సీపీఐ(ఎం) నాయకులు ఈదన్న డిమాండు చేశారు. శనివారం అల్లంపూర్ మండల పరిధిలోని లింగన్నవాయి గ్రామం నుంచి మీటర్లు ఖాళీ పోయిన లబ్ధిదారులు వచ్చి అల్లంపూర్ ఏఈ సంపత్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగనవాయి గ్రామంలోని ఉన్నత పాఠశాల వీధి కాలనీలోని లబ్ధిదారులు విద్యుత్ ప్రమాదం వల్ల సుమారు 20 కుటుంబాలకు విద్యుత్ మోటర్లు కాలిపోయి అదనపు భారం మోయాలని అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కాలిపోయిన లబ్ధిదారులకు రద్దు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సాయన్న, రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్‌లో నమోదు

- మరికల్ ఎంపీడీవో శ్రీనివాసులు, తహసిల్దార్ సునీత



నవ తెలంగాణ-మరికల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం ఐదు పథకాల దరఖాస్తుల ఆన్లైన్లో నమోదు కార్యక్రమం చేపట్టినట్లు మరికల్ మండల ఎంపీడీవో శ్రీనివాసులు, తాసిల్దార్ సునీత, ఉప తాసిల్దార్ శనివారం మరికెల్లో స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం పథకం దరఖాస్తులు ఈనెల 5వ తేదీ వరకు 10 పదివేల 693 దరఖాస్తులు వచ్చాయన్నారు. మరికల్ మండలంలో రేషన్ కార్డుల కోసం 3983 కాసులు వచ్చినట్లు ఆయన వివరించారు. ఇట్టి దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. అనంతరం దరఖాస్తుల ఆన్లైన్ల నమోదు కార్యక్రమాన్ని ఎంపీడీవో, తహసిల్దార్, ఉప తహసిల్దార్ లతారెడ్డి, టీముల వారీగా పరిశీలించారు.

ప్రశాంతంగా జరిగిన గ్రామసభల వేదికలో..

నవతెలంగాణ-ఉండవెల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా గుర్తింపుతో ప్రజల ఆశీర్వాదం పొంది ఇచ్చిన ఐదు హామీలను అమలుపరిచేందుకు కొత్తగా ఈనెల 6 నుంచి గ్రామ సభల ద్వారా గ్రామ సమస్యలను పరిష్కరించే దిశగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టింది. జరిగిన కార్యక్రమంలో ఎక్కడ ఎటువంటి గొడవలు జరగకుండా అధికారులు ప్రశాంతంగా గ్రామసభలు చేపట్టారు. మండలంలోని 16 గ్రామపంచాయతీ లోను 90% దరఖాస్తులు అందజేసినట్లు. ఏమైనా మిగిలిన వారు ఉంటే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్దేశించి నట్లు నడుచుకోవడం జరుగుతుందని అభివృద్ధి అధికారి అంజిరెడ్డి తెలిపారు. మండలంలోని రెండు టీంల ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించినట్లు వారు తెలిపారు. స్థానిక అధికారులు ప్రజాప్రతినిధుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నడిపించామని ప్రజలు ఇబ్బంది లేకుండా ఇటువంటి సమస్యలు ఎదుర్కొనకుండా సాఫీగా కార్యక్రమం చేపట్టినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకట్రావు మండల పంచాయతీరాజ్ అధికారి పద్మావతమ్మ పంచాయతీ కార్యదర్శులు ఉపాధి అధికారులు సిబ్బంది ఆయా గ్రామాల్లోని స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా తపస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ -ఊట్కూర్

ఉపాధ్యాయ సమస్యల పట్ల నిరంతరం పోరాడుతూ ఎల్లప్పుడు విద్యార్థులు శ్రేయ స్సు కోసం నిరంతరం పరి తపించే ఏకైక ఉపాధ్యాయ సంఘం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అని జిల్లా గౌరవ అధ్యక్షులు రామ చంద్రయ్య అధ్యక్షులు రవికుమార్ అన్నారు. శనివారం మండలం పరిధిలోని పెద్ద జట్రం గ్రామంలోని జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో తపస్ మండల అధ్యక్షులు రవికుమార్ అధ్యక్షతన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ ఆఫీసర్ సురేష్ కుమార్, పెద్దజట్రం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, చిన్నపొర్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, మండల గౌరవ అధ్యక్షులు రాంచంద్రయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఉన్న విద్యారంగం సమస్యలు పరిష్కరించి ఉపాధ్యాయుల పదోన్నతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. గత కొన్నేళ్లుగా ఉపాధ్యాయుల నియామకాలు లేకపోవడం వలన విద్యార్థులకు నాణ్యమైన బోధన అందడం లేదని,



వెంటనే మెగా డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి నాణ్యమైన విద్య విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆ విధంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కృషి చేస్తుందని చెప్పారు. పాఠశాలల్లో వెంటనే పారిశుధ్య కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సీతారాములు, బస్వరాజు, మాణిక్ ప్రభు, శంకర్, వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ, నాయకులు అశోక్, లక్ష్మణ్, బాలమురళి, ధనుంజయ, పృథ్వీరాజ్, వెంకటేష్, కిరణ్, శిరీష, కళ్యాణి, హేమలత, తస్లీమ్, సురేష్ కుమార్, శరణమ్మ, బన్నేష్, రమేష్, నర్సిములు, శ్రీనివాస్, వెంకటయ్య, నరేష్, శేఖర్, రవికుమార్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, మహేష్, తిరుమలేష్ పాల్గొన్నారు.

కోస్గి : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) గుండుమాల్ శాఖ డైరీ, క్యాలెండర్ ను శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణ గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుండుమాల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు, రవీందర్ నాయక్, అనంతయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్, మండల గౌరవ అధ్యక్షురాలు, శ్రీమతి గిరిజ, సత్యనారాయణ, రాజశేఖర్, రాఘవేంద్ర ,నర్సింలు, విష్ణు చారి, వినోద్ ,రవితేజ, శ్రీనివాస్, జ్యోతి, నస్రీన్ బేగం, అజ్మీరా, శ్రీదేవి, మన్నెమ్మ , తదితరులు పాల్గొన్నారు.

రసాయన మందులు తగ్గిద్దాం..





నవతెలంగాణ- కోస్గి

సేంద్రియ సాగు పై వ్యవసాయ రంగంలో పెద్ద ఎత్తున వినియోగిస్తున్న రసాయన మందుల ప్రభావం చేత పర్యావరణం కాలుష్యం పెరగడంతో పాటు ఆరోగ్యాలపై ప్రభావం చూపుతున్నాయని హరిత విప్లవ మండలి పాఠశాల సమన్వయకర్త వార్ల మల్లేశం అన్నారు. మండలంలోని ముశ్రీఫా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం సేంద్రీయ సాగు ఆవశ్యకతపై ప్రచారం నిర్వహించారు. పాఠశాల సమీప పంట పొలాలకు వెళ్లి సేంద్రియ సాగు ఆవశ్యకతను వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. వరి సాగు లోని దశలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ సేంద్రీయ పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. నీటివృథా ను అరికట్టేందుకు ఆధునిక సేంద్రియ నీటిపారుదల పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. ఆధునిక వ్యవసాయ పనిముట్ల చేత పెట్టుబడి ఖర్చు తో పాటు సమయం కూడా ఆదా అవు వుతుందని వివరించారు. పంటల ఎదుగుదలకు జీవ ఎరువులు, చీడ పురుగుల నివారణ కోసం జీవ క్రిమిసంహారక మందులు వాడాలని సూచించారు. నాట్ల కోసం నేలను సిద్ధం చేయడములో పాల్గొన్నారు. నారుమడులు పరిశీలించి రైతులతో కలిసి వరినాట్లు వేశారు. వరిసాగు చేయడంలో రైతులు చేపట్టిన యాజమాన్య దశలు ప్రత్యక్షంగా పరిశీలించారు. కోళ్ల పెంపకం, పాడిపరిశ్రమ వంటి వ్యవ సాయ అనుబంధ పరిశ్రమల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. నీటి వనరుల సంరక్షణ పద్ధతుల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమం లో ఎర్త్ క్లబ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో పాల్గొన్న జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు

నవతెలంగాణ-గట్టు

మండల కేంద్రంలో జడ్పీటీసీ బాసు శ్యామల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటీల పథకం దరఖాస్తు ఫారాన్ని లబ్దిదారులకు అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పతకాలపై మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత, పథకాలకు అర్హులైన లబ్దిదారులు దరఖాస్తు ఫారాలను నింపి సంబంధించిన అధికారులకు అందజేసి దరఖాస్తు రసీదును తీసుకొని జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని కోరారు అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





ఊట్కూర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం నేటికీ ముగిసింది శనివారం చివరోజు కావడంతో మండలంలోని 23 గ్రామపంచాయతీలలో దరఖాస్తుదారులు ప్రజా పాలన కార్యక్రమం యొక్క ప్రత్యేక అధికారులకు తమ తమ దరఖాస్తు లను సమర్పించుకున్నారు మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలనుండి వచ్చిన దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శి శివ లీల తీసుకున్నారు గ్రామంలో దాదాపు 982 దరఖాస్తు వచ్చినట్లు వచ్చినట్లు చిన్న పొర్ల గ్రామ సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని శనివారం చీపునుంతల గ్రామానికి చెందిన వస్పుల లక్ష్మమ్మ(60) అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందింది. లక్ష్మమ్మ దహన సంస్కారల కోసం కాంగ్రెస్ నాయకులు రూ. 6 వేలు ఆర్థికసాయం అందజేశారు. తలకొండపల్లి కాంగ్రెస్ మండలాధ్యక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి రూ. 3 వేలు, మాజీ మండలాధ్యక్షులు గుజ్జల మహేశ్ రూ. 3 వేలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బండి రఘుపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు, వార్డు మెంబర్ పెంటయ్య, నరసింహ, శ్రీశైలం గౌడ్, నాయకులు మల్లేష్ గౌడ్, జంగయ్య రమేష్, సాయినాథ్, శ్యంలాల్, రమకిష్తయ్య, యాదయ్య, శేకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

420 గ్రాముల గంజాయి పట్టివేత

నవ తెలంగాణ ఊట్కూర్

ట్రాన్స్ ఫోర్స్ పోలీసు ల్ దాడులలో 420 గ్రాముల గంజాయి పట్టుబడిన సంఘటన మక్తల్ మండలంలో చోటుచేసుకుంది సీఐ రామ్ లాల్ ఎస్సై పార్వతులు తెలిపిన వివరాలు ప్రకారం ఈ విధంగా ఉన్నాయి . జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా పరిధిలో గంజాయి నిర్మూలన ప్రధాన ధ్యేయంగా నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ లో మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ గుడిగండ్ల గ్రామ శివారులోనీ జాతీయ రహదారి పక్కన ప్రబిన నాయక్(సన్నాఫ్)గౌరంగ్ నాయక్ అనే వ్యక్తి కవర్ లో గంజాయి పెట్టుకొని ఉండగా పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి అతని వద్ద నుండి గంజాయి పట్టుకుని పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగిందని పోలీసులు తెలిపారు. మక్తల్ సిఐ రామ్ లాల్, ఎస్సై పర్వతాలు నిందితుని విచారించగా అతను ఒరిస్సా రాష్ట్రనికి చెందిన వ్యక్తి గుడిగండ్ల శివారులోని ఇటుక బట్టీలు గత నాలుగు సంవత్సరాల నుండి పనిచేస్తుండగా ప్రస్తుతం అతని వద్ద నుండి 420 గ్రాముల గంజాయి పట్టుకొని నిందితుని రిమాండ్ కు తరలించడం జరిగిందని సిఐ రామ్ లాల్, ఎస్సై పర్వతాలు తెలిపారు.

సాహిత్య సదస్సులో శ్రీకాంత్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధమైన దోమకొండ సంస్థానం ఆధ్వర్యంలో తెలుగు సాహిత్య అభ్యున్నతికి తెలంగాణ సంస్థానాల వారి సేవ అనే అంశంపై నిర్వహించిన సాహిత్య సదస్సులో జిల్లాకు చెందిన ప్రముఖ పరిశోధకులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా దోమకొండ సంస్థా నంలో జరిగిన ఈ సాహిత్య సదస్సులో శ్రీకాంత్ " లోకాయపల్లి సంస్థానం - సాహిత్య సేవ " అనే అంశంపై పత్ర సమర్పణ చేశారు. ఈ సంస్థానంలో వెలిసిన పండితుల గురించి ప్రసం గించారు. అనంతరం శ్రీకాంత్ ను దోమ కొండ సంస్థానధీశులు అనిల్ కామినేని తదితరులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్థానా ధీశులు, తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య తంగెడ కిషన్ రావు, శ్రీ కంచి చంద్రశేఖర సరస్వతి విశ్వ మహా విద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎన్. జయరామిరెడ్డి, ప్రముఖ పరిశోధకులు వైద్యం వేంకటేశ్వరాచార్యులు, డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి, చరిత్ర పరిశోధకులు ఈమని శివనాగిరెడ్డి, తెలంగాణ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు సిహెచ్. లక్ష్మణ చక్రవర్తి, దోమకొండ సంస్థాన ట్రస్టు సభ్యులు బాబ్జీ జాలాది తదితరులు పాల్గొన్నారు.

అంధుల ఆశ్రమ పాఠశాలలో పండ్లు పంపిణీ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జవహర్ బాల్ మంచ్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ ఎన్.సుదర్శన్ తన జన్మదిన వేడుకలను స్థానిక మెట్టుగడ్డలోగల అంధుల ఆశ్రమ పాఠశాలలో జరుపుకున్నారు. ఈసందర్భంగా చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. సుదర్శన్ మాట్లాడుతూ నా జన్మదినాన్ని ప్రతి ఏడాది విద్యార్థుల మధ్య జరుపు కుంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. జేబీఎం ఆధ్వర్యంలో త్వరలో 8-17 సంవత్సరాల విద్యా ర్థులకు వివిధ అంశాల్లో పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి స్తామని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరో హించాలని కోరారు. కార్యక్ర మంలో జేబీఎం కోఆర్డినేటర్లు ప్రసాద్ ముదిరాజ్, రవి, నరేందర్, కిషోర్, మహేష్, గడిగ శంకర్, బురాన్, శివ, రఘు, సాధిక్ పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ఏకమవుదాం

- యునైటెడ్ ముస్లిం అడ్వైజరీ ఫోరం ప్రతినిధులు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా ముస్లింలు, దళితులు, ఆదివాసీలు, బీసీలు, క్రైస్తవులు, ఇతర సెక్యూలర్ వాదులందరూ ఏకం కావాల్సిన అవసరం ఉందని యునైటెడ్ ముస్లిం అడ్వైజరీ ఫోరం ప్రతినిధులు కోరారు. జిల్లా కేంద్రంలోని ఫోరం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మన చిన్నపాటి నిర్లక్ష్యం, అలసత్వం మతోన్మాద ఫాసిస్టు కమ్యూనల్ శక్తులకు బలాన్ని చేకూరుస్తాయన్నారు. మతోన్మాద శక్తులకు అధికారాన్ని దూరం ఉంచడానికి మనమంతా ఐక్యంగా పనిచేద్దామని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, దానిని నిస్వార్థంగా, విచక్షణతో వాడుకుంటే దేశ రాజ్యాంగాన్ని, లౌకికవాదాన్ని కాపాడుకోగల్గుతామని అన్నారు. ముస్లిం అడ్వైజరీ ఫోరం ప్రతినిధి బృందం మహబూబ్నగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలను సందర్శించి మతసామరస్య లౌకిక శక్తులను ఏకం చేయడానికి కృషి చేస్తుందన్నారు. ఈ మేరకు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఓటు హక్కు లేని అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోని సీనియర్ కాంగ్రెస్ నేత ఒబేదుల్లా కొత్వాల్ కు ఎమ్మెల్సీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఫోరం కన్వీనర్ గులాం గౌస్, కోకన్వీనర్లు ఖాలెద్ నవీద్, హాజి సలీం, మీర్ షోయబ్ అలీ, షేక్ సిరాజుద్దీన్, మౌల్వి మహ్మద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనతో అర్హులందరికీ ఆరు గ్యారంటీ పథకాలు

- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్

నవతెలంగాణ-ఆమనగల్

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలనతో అర్హులందరికీ ఆరు గ్యారంటీ పథకాలు అందుతాయని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్ అన్నారు. శనివారం కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమం విజయవంతమైందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు నీలా తులసి రామ్, అర్జున్, రాజా, మీనా, సునీత, అధికారుల బృందం పాల్గొన్నారు.

ప్రజా పాలన కార్యక్రమానికి విశేష స్పందన

- డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-ఆమనగల్

రాష్ట్ర ప్రభుత్వం గత నెల 28 నుండి ఈ నెల 6 వరకు నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి ప్రజల నుండి విశేషస్పందన లభించడంతో కార్యక్రమం విజయవంతమైందని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అభయహస్తం పథకం ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారంటీలను ప్రజలకు అందించాలనే లక్ష్యంతో గ్రామాల్లో వారం రోజుల పాటు చేపట్టిన కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహలక్ష్మి పథకం, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులను అధికారులకు అందించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పకుండా నేరవేర్చుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని, ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, నాయకులు కేశని బుచ్చయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ప్రజాపాలన విజయవంతం

- ప్రజా పాలనలో వచ్చిన ప్రతి దరఖాస్తులను ఆన్లైన్లో చేర్చాలి
- అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల





నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా లో ప్రజాపాలన కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. 28 డిసెంబరు 2023 నుంచి 06 జనవరి 2024 వరకు ప్రజాపాలన కొనసాగిందని తెలిపారు. జిల్లాలోని 20 మండలలో 461 గ్రామాలలో ప్రజాపాలన కొనసాగిందని తెలిపారు. 86 మున్సిపాలిటీ వార్డులలో కూడ ప్రజాపాలన ధరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. 195235 ధరఖాస్తులను చేసుకోవడం జరిగిందన్నారు. ఆరు గ్యారెంటీల పథకాల కోసం ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని చెప్పారు. ఆరు గ్యారెంటీల పథకాలను అమలు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించేందుకు అధికారులకు ఆదేశాలు జారి చేశారు. దీంతో మహలక్ష్మీ, రైతు భరోసా, గృహ జ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం పథకాలకు అర్హులైన లబ్ధిదారులు భారీ సంఖ్యలో ధరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. లబ్ధిదారుల నుంచి స్వీకరించిన ధరఖాస్తులను అధికారుల పర్యవేక్షణలో పరిశీలించడం జరుగు తుందని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా ధరఖాస్తులు వచ్చాయని చెప్పారు.

నారాయణపేట టౌన్ : ప్రజా పాలనలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి ఆన్లైన్ చేయాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. శనివారం నారాయణపేట ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి డాటా ఎంట్రీ ఆన్లైన్ పరిశీలించారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి ఆన్లైన్లో పొందుపరచాలన్నారు. ప్రతిరోజు టీం వర్క్ ఇచ్చిన టార్గెట్ ప్రకారం డాటా ఎంట్రీ నిర్వహించాలన్నారు. అనంతరం ధన్వాడ, మరికల్ ఎంపీడీవో కార్యాలయాలలో డాటా ఎంట్రీలను పరిశీలించి ఎన్ని ఎంట్రీ చేశారని అడిగి తెలుసుకున్నారు. డాటా ఎంట్రీ కి సిబ్బంది తక్కువ అయిన పక్షంలో రెవెన్యూ అధికారులు సహాయం తీసుకోవాలన్నారు. ఈనెల 12 లోపు డాటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు.

ఏదుల రిజర్వాయర్ నుంచి నిర్మించే డిండి రిజర్వాయర్ ను రద్దు చేయాలి

- ఉమ్మడి జిల్లా సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కందాల రామకృష్ణ

నవ తెలంగాణ పెద్దకొత్తపల్లి

గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ఏదుల రిజర్వాయర్ నుంచి నిర్మించే డిండి రిజర్వాయర్ను రద్దు చేయాలని సీపీఐ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కందాల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలోని తన నివాస గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి రిజర్వాయర్ నిర్మించి నేటికీ భూములు కొరకు పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించలేదని వీటి కసం సిపిఐ పార్టీ సిపిఎం పార్టీ ప్రజాసంఘాలు రైతులు పోరాటాలు చేస్తున్నారని కానీ గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల రైతులు బజార్లో పడ్డారని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల 90 టీఎంసీల నీళ్ల నిలువ ఉంటాయని అప్పటి సీఎం కేసీఆర్ అన్నారని అదేవిధంగా 12 లక్షల ఎకరాలకు నీరు అందిస్తామని అన్నారని ఇది ఎలా సాధ్యమవుతుందని ఆయన అన్నారు. గత ప్రభంలో ప్రభుత్వంలో ఉన్న కేసీఆర్ రెండు జిల్లాల మధ్యన తగాదా పెట్టేందుకు, భారీగా ముడు పూలు తీసుకోవడానికి ఏదుల బహిరంగ సభలో మరియు అసెంబ్లీ సాక్షిగా నిలిపివేస్తానని చెప్పి మోసపూరితంగా వీటి నిర్మాణానికి టెండర్లు, జీవోలు కూడా ఇచ్చారని ఆయన అన్నారు.

కరాటే మాస్టర్ల సన్మానం

నవతెలంగాణ-ఆమనగల్

కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన కరాటే మాస్టర్ మహేష్, సతీష్ కుమార్‌లను శనివారం ప్రముఖ సంఘ సేవకులు, సాయిరాం మెడికల్ నిర్వాహకులు పాపిశెట్టి రాము శ్వేత దంపతులు ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన మహేష్ గోల్డ్ మెడల్ సాధించగా కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామానికి చెందిన సతీష్ కుమార్ వెండి పతకం సాధించారు. ఈ సందర్భంగా రాము శ్వేత దంపతులు ఆమనగల్ పట్టణంలోని తమ నివాసంలో వారు ఇరువురిని శాలువాలతో సన్మానించి అభినందించారు.

వైభవంగా వేణుగోపాల స్వామి కళ్యాణోత్సవం

ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్

నవతెలంగాణ-కేశంపేట

మండల పరిధిలోని వేముల్ నర్వ గ్రామ శివారులోగల లంబయ్య గుట్టపై వెలసిన శ్రీవేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం స్వామివారి కళ్యాణం ఉత్సవ కార్యక్రమాన్ని చాలా ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛిరణలతో నిర్వహించిన కళ్యాణోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. అనంతరం కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తాండ్ర విశాల



శ్రావణ్ కుమార్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మంజుల మల్లేష్, ఉప సర్పంచ్ జ్యోతి నాయకులు పల్లె ఆనంద్ కుమార్, గోపాల్, మనోహర్ గౌడ్, ఆనంద్ కుమార్ రెడ్డి, గిరి యాదవ్, కరుణాకర్ రెడ్డి, గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్యలో మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అయోధ్య నగరంలో మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం నామకరణం చేసినందుకు శనివారం తెలంగాణ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో భారత ప్రధానికి నరేంద్ర మోడీ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ పాలమూరు పట్టణంలో భారీ ఎత్తున శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మాజీమంత్రి డీకే అరుణమ్మ, రాష్ట్ర నాయకులు, బిజెపి పాలమూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఏపీ మిథున్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అయోధ్యలో విమానాశ్రయానికి మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం నామకరణం చేసి భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభం చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు తమ కుటుంబీకుల పేర్లు పెట్టడం జరిగిందన్నారు. భారతీయ జనతా పార్టీకి చెందిన వ్యక్తి నరేంద్ర మోడీ ప్రధానిగా ఉండడం వల్లే మహనీయుని పేరు పెట్టడం జరిగిందన్నారు.వాల్మీకి బోయల ప్రధాన డిమాండ్ ఎస్టీ జాబితాలో చేర్చాలని అంశం దాన్ని భారత ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ వేదిక ద్వారా వాల్మీకి సోదరులకు హామీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జ్ఞానపీఠము, శ్రీ శ్రీ శ్రీ మహా మృత్యుంజయ పంచముఖ ఆంజనేయస్వామి అంతర్జాతీయ తత్వ జ్ఞాన ధర్మ ప్రచారకర్త మహర్షి శ్రీ రగోతమాచార్యులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు రాచాల జనార్దన్, నలిగేసి లక్ష్మీనారాయణ హనుమంతు. తెలంగాణ వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది కురుమయ్య ఉపాధ్యక్షులు ,మాజీ కౌన్సిలర్ పెద్ద నర్సింలు .జిల్లా అధ్యక్షులు పొన్నకల్ కృష్ణయ్య .జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర నర్సింలు. జిల్లా కోశాధికారి కే సతీష్ కుమార్, తెలంగాణ వాల్మీకి సంఘం యువసేన జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ ,నాగరాజు, బోయ రమేష్,సాయి పవన్, యాదయ్య..సత్యం,వెంకటయ్య. అల్లన్న,దాసు, రావవేందర్. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.







సమాజంలో పత్రికల పాత్ర గొప్పది

- ప్రజల పక్షాన నిలబడే పత్రిక నవ తెలంగాణ
- నవ తెలంగాణ 2024 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-షాద్‌నగర్

నవతెలంగాణ దినపత్రిక నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతుందని, సమాజంలో పత్రికల పాత్ర గొప్పదని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్‌నగర్ నియోజకవర్గ ఆర్సి ఇన్‌చార్జి నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2024 సంవత్సరపు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నవతెలంగాణ జర్నలిస్టులు ఎమ్మెల్యేను శాలువతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అవినీతి అన్యాయాలను అక్రమాలను వెలికి తీసి ప్రజలకు ప్రభుత్వాలకు వారదులుగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమాలను అర్హులకు అందేలా చూడాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. సమస్యలపై నిర్భయంగా వార్తలు రాయాలని ఎవరి ప్రలోభాలకు లోనుకాకూడదని వివరించారు. జర్నలిస్టులు సమాజంలో కీలక పాత్ర పోషించాలని, అలాంటప్పుడే పత్రికలపై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజు, చిల్కమర్రి రవీందర్ రెడ్డి, బుడ్డ నర్సింహ, చిల్కమర్రి నర్సింలు, భరత్ చంద్ర, అందే మోహన్, కిందిబాయి మహేందర్, పురుషోత్తం రెడ్డి, మల్లేష్, బాదేపల్లి సిద్దార్థ, బుచ్చిలింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల కాంట్రాక్టర్లకు అందని బిల్లులు





- ఆరు నెలలుగా బిల్లుల కోసం ఎదురుచూస్తున్న వైనం
- ప్రభుత్వం స్పందించాలని వినతి

నవతెలంగాణ-షాద్‌నగర్

గురుకులాల పాఠశాలలు, కళాశాలలో సరుకులను పంపిణీ చేస్తున్న కాంట్రాక్టర్లకు ఆరు నెలలుగా ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదు. ప్రతి నెల చెల్లించాల్సిన బిల్లుల చెల్లింపులో కాంట్రాక్టర్లను అదిగో ఇదిగో అంటూ మభ్యపెడుతూ ప్రభుత్వం కాలయాపన చేస్తుంది. ప్రతినెల అప్పులు చేస్తూ సరుకులను పంపిణీ చేస్తున్న కాంట్రాక్టర్ల పరిస్థితి దయానియంగా మారింది. సుమారుగా 8 నుంచి 15 లక్షల రూపాయలను ఒక్కొక్కరికి చెల్లించాల్సి ఉంది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో బిల్లులో అందకపోవడం వల్ల ప్రతినెలా సరుకుల పంపిణీల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి వస్తుందని, ఇప్పటికే ఇంట్లో ఉన్న బంగారాలను సైతం తాకట్టు పెట్టి సరుకులను పంపిణీ చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక నెల, రెండు నెలలు బిల్లులు రాకుంటేనే చాలా ఇబ్బంది అవుతుందని, ఆరు నెలలపాటు బిల్లులు చెల్లించకపోవడంతో ఆర్థిక పరిస్థితి మరింత దయానియంగా మారింది. ప్రభుత్వం టెండర్ల ద్వారా సరుకుల సరఫరా కాంట్రాక్టర్లను దక్కించుకొని జీవనోపాధి పొందుతున్న కాంట్రాక్టర్లకు ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. గురుకులాల్లో సరుకులను సరఫరా చేయలేక అప్పులు చెల్లించలేక ఆందోళనకర పరిస్థితుల్లో జీవితాలను గడుపుతున్నామంటూ విలపిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో పలుమార్లు ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందించిన ఫలితం శూన్యంగానే ఉందని సమస్య పరిష్కరించడంలో ప్రభుత్వాధికారులు చొరవ చూపడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమకు బిల్లులు చెల్లించి న్యాయం చేస్తారని జిల్లా కలెక్టర్లకు విన్నవించుకుంటున్నారు.

బిల్లులను వెంటనే చెల్లించాలి



గత ఆగస్టు నుంచి క్యాటరింగ్‌కు సంబంధించిన బిల్లులు ఇప్పటివరకు రాలేదు. ఇప్పటికే ఎనిమిది లక్షలకు పైగా ఖర్చు చేశాను. అప్పులు చేసి నెలకు వడ్డీలు కట్టడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాను. ఇప్పటికి మా భార్య బంగారం కుదువ పెట్టి వంట చేసే మనుషులకు జీతాలు ఇస్తున్నాము. మా దయ ఉంచి ప్రభుత్వం బిల్లులను వెంటనే చెల్లించాలి.

పి జగన్ గురుకుల పాఠశాల కాంట్రాక్టర్ కమ్మదనం

ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం

ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మేము ప్రతి నెల గ్యాస్ సిలిండర్లు, వంట మనుషులకు సొంత డబ్బులు ఇవ్వలేక అప్పులు చేస్తున్నాం. ప్రతి నెల అప్పులు చేయాలంటే చాలా ఇబ్బంది అవుతుంది. బయట డబ్బులు కూడా ఎవ్వరు ఇచ్చే పరిస్థితిలో లేరని, ఉన్న ఆస్తులు తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి వస్తుంది. ప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోని వెంటనే డబ్బులు చెల్లించాలి.

దుర్గని శ్రీను గురుకుల పాఠశాల కాంట్రాక్టర్ కొందుర్గు